


ఈనాడు

కరీంనగర్ 8-8-2019 గురువారం సిటీ సంపుటి 45 సంచిక 360

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50. పేజీలు 16+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi




## బంగారం @ రూ.39,000



బంగారం, వెండి ధరలకు పట్టపగ్గాలు ఉండటం లేదు. అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో, పెట్టుబడులు అధికంగా రావడం వల్ల, ఒక్కరోజులోనే పసిడి ధర అమాంతం పెరిగింది. తెలుగు రాష్ట్రాల బులియన్ ట్రేడింగ్ విపణిలో బుధవారం రాత్రి 11 గంటల సమయానికి 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ. 38,900-39,000 మధ్య కదులుతోంది. కిలో వెండి ధర రూ.44,000 పైకి చేరింది.

## వడ్డీరేట్లు తగ్గుతాయ్



రుణాలపై వడ్డీరేట్లు తగ్గేందుకు వీలు ఏర్పడింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వైమాసిక ద్రవ్య, పరపతి విధాన సమీక్షలో రెపోరేటును 0.35 శాతం తగ్గించి 5.4 శాతానికి, రివర్స్ రెపోరేటును 0.35 శాతం తగ్గించి 5.15 శాతానికి పరిమితం చేయడమే ఇందుకు కారణం. ఇది వినియోగదారులకు సంతోషం కలిగించే అంశమే. దేశ వృద్ధిరేటు అంచనాలను 7 శాతం నుంచి 6.9 శాతానికి పరిమితం చేయడం ఆందోళన కలిగించే అంశం.

బిజినెస్‌లో

# పసిడి పంటలపై వడ్డీ పోటు

## బంగారం తాకట్టు పెడితే సాధారణ అప్పు కిందే లెక్క

- అక్టోబరు నుంచి వడ్డీ రాయితీ లభించదు
- పంటరుణ ఖాతాలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి
- బ్యాంకులకు ఆదేశాలిచ్చిన కేంద్ర వ్యవసాయశాఖ

ఈనాడు, హైదరాబాద్: వ్యవసాయ పెట్టుబడుల కోసం బంగారం తాకట్టు పెట్టి రైతులు తీసుకునే రుణాలు ఇక వ్యవసాయ రుణ ఖాతాలోకి రావు. వాటికి కేంద్రం వడ్డీ రాయితీ ఇవ్వదు. సాధారణ ప్రజలు బంగారం తాకట్టు పెడితే 9 నుంచి 10.5 శాతం వరకూ వడ్డీని బ్యాంకులు వసూలు చేస్తున్నాయి. అక్టోబరు ఒకటో తేదీ నుంచి రైతులకూ ఇదే వర్తిస్తుంది. ఈ విషయాలను స్పష్టం చేస్తూ కేంద్ర వ్యవసాయశాఖ దేశంలోని అన్ని బ్యాంకులకు, రాష్ట్ర వ్యవసాయశాఖలకు ఆదేశాలిచ్చింది. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి(ఎస్ఎల్‌బీసీ) ఒక్కో పంటకు ఎకరాకు ఎంత రుణం ఇవ్వాలో ఏటా నిర్ణయిస్తుంది. ...మిగతా 2లో



# భారత్‌తో వాణిజ్యం రద్దు

## కనిష్ఠ స్థాయికి దౌత్య సంబంధాలు



ఇకపై మా రాయబారులు దిల్లీలో ఉండరు. మా దేశంలోని భారత రాయబారులనూ వెనక్కి పంపిస్తాం. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి రద్దుచేసి భారత్ తనకు తానే హాని చేసుకుంది.

- పాక్ ప్రకటన

- హైకమిషనర్ బిసారియా బహిష్కరణ
- పాకిస్థాన్ తీవ్ర నిర్ణయాలు

ఇస్లామాబాద్, దిల్లీ: జమ్ము-కశ్మీర్‌పై భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై పాకిస్థాన్ తీవ్రంగా స్పందించింది. ఆ రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక ప్రతిపత్తిని చట్టవిరుద్ధంగా, ఏకపక్షంగా రద్దు చేసిందని విమర్శించింది. ఇందుకు ప్రతిచర్యగా భారత్‌తో దౌత్య సంబంధాలను 'కనిష్ఠ స్థాయి'కి తగ్గించింది. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రద్దు చేసింది. ఇస్లామాబాద్‌లోని భారత హై కమిషనర్ అజయ్ బిసారియాను బహిష్కరించింది. దిల్లీలో బాధ్యతలను స్వీకరించాల్సి ఉన్న తమ రాయబారి మొయిన్ ఉల్ హక్‌ను అక్కడికి పంపరాదని నిర్ణయించింది. బుధవారం ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అధ్యక్షతన జరిగిన జాతీయ భద్రతా సంఘం(ఎన్ఎస్‌సీ) సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అత్యున్నత స్థాయి పౌర, మిలిటరీ అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. ...మిగతా 2లో

## ముంబయిపై ఉగ్ర గురి

- జైష్-ఎ-మహమ్మద్ దాడులకు తెగబడే అవకాశం
- నిఘా వర్గాల హెచ్చరిక 13లో

# ఆసుపత్రుల్లో నేడు వైద్య సేవల బంద్

## ఎన్ఎంసీ బిల్లుపై ఐఎంఏ నిర్ణయం

## జూడాలు అత్యవసర సేవలకూ దూరం

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఎంసీ బిల్లును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా వైద్యులు మరోమారు వైద్య సేవల బంద్‌కు నిర్ణయించారు. దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నా కేంద్రం స్పందించడం లేదన్న ఆలోచనతో గురువారం ఉదయం 6 నుంచి శుక్రవారం ఉదయం 6 గంటల వరకు అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో సేవలు నిలిపివేస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) రాష్ట్ర అధ్యక్షులు డా.బి.ప్రతాప్‌రెడ్డి ప్రకటించారు. ఇందులో అత్యవసర ...మిగతా 2లో



సుష్మాస్వరాజ్ పార్థివదేహానికి బుధవారం దిల్లీలో నివాళులు అర్పించిన అనంతరం ఆమె భర్త స్వరాజ్ కౌశల్‌ను పరామర్శిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ. చిత్రంలో భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడు జేపీ నడ్డా, సుష్మ కుమార్తె బన్సూరీ కౌశల్, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**సుష్మకు కన్నీటి వీడ్కోలు** 13లో



## పిచికారి.. అంతా ఒకేసారి

తెగులు సోకిన పంటలకు పురుగు మందులు పిచికారి చేయాలంటే కూలీల కొరత. మందులు పిచికారి చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాలకే ముప్పు. ఎకరా విస్తీర్ణంలోని పంటలపై పిచికారి చేయాలంటే సుమారు రూ.500 నుంచి 600 వరకు వ్యయమవుతోంది. కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన స్ప్రే మిషన్‌తో పది నిమిషాల్లో ఈ పని పూర్తవుతుంది. ఖర్చు కూడా ఎకరాకు రూ.130. మందులకు అయ్యే వ్యయాన్ని అన్నదాతలే భరిస్తారు. మొక్కలు ఐదారు అడుగులు పెరిగినా యంత్రం తిరుగుతుంది. మెట్ట పంటలైన పత్తి, మిరప, పెసర తదితర వాటిల్లో ఉపయోగించవచ్చు.

-ఈనాడు, సూర్యాపేట

## భారీగా పెరిగిన రైతుబీమా ప్రీమియం

- గతేడాదికన్నా 56 శాతం పెంపు
- ఒక్కో రైతుకు కట్టేది రూ. 3,555 9లో



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని ప్రాజెక్టు నుంచి దిగువకు విడుదలవుతున్న నీరు

## ఇదీ సంగతి!




# రెండు, మూడు రోజుల్లో శ్రీశైలం గేట్ల ఎత్తివేత!

- వారం రోజుల్లో గోదావరి నుంచి 550 టీఎంసీలు సముద్రంలోకి

ఈనాడు, హైదరాబాద్: కృష్ణ, గోదావరి నదులకు వరద ఉద్ధృతి పెరిగింది. మహారాష్ట్ర, కర్ణాటకలలో నదులకు భారీగా వరద ఉండటంతో దిగువకు నీటి విడుదల అధికమైంది. కృష్ణాలో నారాయణపూర్ నుంచి బుధవారం ఉదయం 3.93 లక్షల క్యూసెక్కుల నీటిని జూరాలకు విడుదల చేయగా, సాయంత్రం ఆరు గంటలకు 4.65 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. అర్ధరాత్రికి 5 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉంది. గోదావరిలో ప్రాణహిత నుంచి దిగువకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ధవళేశ్వరం నుంచి 10.6 లక్షల క్యూసెక్కుల నీటిని బయటకు వదిలారు. అంటే ఒక్క రోజులో వంద టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లింది. ఆగస్టు ఒకటి నుంచి ఏడో తేదీ వరకు గోదావరి నుంచి సుమారు 550 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లింది. ...మిగతా 2లో



## బాలగాంధీల చరఖా మంత్రం



గాంధీ గ్లోబల్ ప్యామిలీ, గాంధీజ్ఞాన్ ప్రతిష్ఠాన్ సంస్థల పిలుపు మేరకు రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చేనేతను అమితంగా ప్రేమించి ఆదరించిన మహాత్ముడి ఆశయం మేరకు చేనేతకు చేయూతనిచ్చేందుకు స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో గాంధీ వేషధారణలో విద్యార్థులు 'చరఖా' ఆకృతిలో కూర్చొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివిధ పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. చేనేత వస్త్రాలను ధరించి ఆదరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

–న్యూస్‌టుడే, భువనగిరి

# కేంద్ర పన్నుల వాటా, గ్రాంట్లలో స్పష్టత

- 14 నాటికి ప్రతిపాదనలు అందించనున్న శాఖలు
- ఆగస్టు నెలాఖరు లేదా సెప్టెంబరు మొదటివారంలో తెలంగాణ బడ్జెట్
- చురుగ్గా జరుగుతున్న ఆర్థిక శాఖ కసరత్తు

ఈనాడు - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ పూర్తి స్థాయి బడ్జెట్‌పై కసరత్తు వేగవంతం చేసింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్రం ఓట్‌ఆన్ అకౌంట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్పుడు ఓట్‌ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆమోదించింది. గతనెల కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంతో కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులకు సంబంధించి పూర్తి స్పష్టత వచ్చింది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి రాష్ట్ర బడ్జెట్‌పై ఆర్థికశాఖ దృష్టి సారించింది. ఈ నెల 14వ తేదీ నాటికి 2019-20 బడ్జెట్ ప్రతిపాదనలతో పాటు 2018-19 సవరించిన బడ్జెట్ అంచనాల ప్రతిపాదనలను ఆర్థిక శాఖకు అందచేయాలని ఇప్పటికే అన్ని శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. త్వరలోనే శాసనసభ సమావేశాలను నిర్వహించి పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఓట్‌ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకూ ఆరునెలల కాలానికి ఆమోదించిన నేపథ్యంలో ఈ నెలాఖరు లేదా సెప్టెంబరు మొదటివారంలో పూర్తిస్థాయి బడ్జెట్‌కు అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు.

### ఇదీ అంచనా!

కేంద్రం నుంచి రాష్ట్రానికి పన్నుల వాటాగా 2019-20 ఆర్థిక సంవత్సరానికి రూ.19,718 కోట్లు వస్తాయని రాష్ట్ర ఆర్థిక శాఖ అంచనా వేసింది. మొదటి మూడు నెలల్లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లను విశ్లేషించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ నెలాఖరు వరకూ రాష్ట్రానికి రూ.1351 కోట్లు మాత్రం గ్రాంట్ల రూపంలో వచ్చాయి. మొదటి త్రైమాసికంలో ఉపాధిహామీ పథకం, 14వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి అందలేదు. ఈ నిధులు త్వరలో అందుతాయని రాష్ట్ర ఆర్థికశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో గ్రాంట్ల రూపంలో రూ.8177 కోట్లు రాగా పన్నుల వాటాగా రూ.13614 కోట్లు వచ్చాయి. ఈ ఏడాది మొదటి మూడు నెలల్లో ఐసీడీఎస్‌కు రూ.157 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్‌కు రూ.420 కోట్లు, స్వచ్ఛభారత్ మిషన్‌కు రూ.119 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకు రూ.129 కోట్లు, అమృత్‌కు రూ.187 కోట్లు సర్వశిక్షా అభియాన్‌కు రూ.240 కోట్ల నిధులు వచ్చాయి.

### ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు స్వల్పమార్పులతో

వస్తు సేవల పన్ను (జీఎస్టీ), అమ్మకం పన్నుతోపాటు ఇతర రాబడుల్లో పూర్తి స్పష్టత వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్ రూపుదిద్దుకుంటోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 22న రూ.1.82 లక్షల కోట్లతో 2019-20 ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. 2018-19 బడ్జెట్ అంచనాలకంటే 4.4 శాతం పెరుగుదలతో వాస్తవ వ్యయం ప్రాతిపదికగా బడ్జెట్ రూపొందించారు. బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ మౌలిక స్వరూపంలో భారీ మార్పులు లేకున్నా అంచనాలు, రాబడుల్లో మరింత స్పష్టతతో పూర్తిస్థాయి బడ్జెట్ ఉంటుందని ఆర్థిక శాఖ అధికారులు అభిప్రాయపడ్డారు.

# భారత్‌తో వాణిజ్యం రద్దు

(మొదటి పేజీ తరువాయి)

దేశ భద్రతకు సంబంధించి ఈ సంఘమే చర్చలు జరిపి నిర్ణయాలు తీసుకుంటుంది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలపై అనంతరం ప్రభుత్వం ప్రకటన వెలువరించింది. "భారత్‌తో దౌత్య సంబంధాలను చాలా తక్కువ స్థాయిలోనే జరపాలని ఈ సమావేశం నిర్ణయించింది. ఇరు దేశాల మధ్య కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందాలను పునఃసమీక్షించాలని తీర్మానించింది. స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 14ను కశ్మీరీల సంఘీభావ దినంగా పాటించాలని, ఆగస్టు 15న నల్ల దినంగా జరపాలని సూచించింది." అని ప్రకటన పేర్కొంది. దౌత్య సంబంధాలను బాగా తగ్గించాలన్న నిర్ణయం వెలువడిన నిమిషాల్లోనే భారత హైకమిషనర్ బహిష్కరణపై ఉత్తర్వులు వెలువడ్డాయి. "ఇకపై మా రాయబారులు దిల్లీలో ఉండరు. ఇక్కడ ఉన్న వారి రాయబారులను వెనక్కి పంపిస్తాం" అని విదేశాంగ మంత్రి షా మెహమూద్ ఖురేషి చెప్పారు. అంతకుముందు పార్లమెంటులో ఖురేషి మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడం ద్వారా భారత్ తనకుతానుగా హాని చేసుకుందని తెలిపారు. ఈ సమస్యపై చర్చించడానికి చైనా వెళ్లే అవకాశం ఉందని అన్నారు. అంతర్జాతీయ చట్టాలు, దౌత్య మార్గాలు, చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించాలన్న విధానానికి కట్టుబడి ఉన్నట్టు పార్లమెంటులో తీర్మానించారు. కశ్మీరీలకు మద్దతు తెలిపాలని కూడా నిర్ణయించారు. కశ్మీర్ లోయలో మానవహక్కుల ఉల్లంఘనపై ప్రచారం చేయాలని దౌత్య అధికారులను ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆదేశించారు. నిఘాను పెంచాలని సైన్యాధికారులకు సూచించారు.



బుధవారం ఇస్లామాబాద్‌లో ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలో సమావేశమైన పాకిస్థాన్ జాతీయ భద్రతా కమిటీ

### మన దేశంపై ప్రభావం ఉండదు: ఖుర్షీద్

పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయం భారత్‌పై ప్రభావం చూపదని విదేశీ వ్యవహారాల మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సల్మాన్ ఖుర్షీద్ వ్యాఖ్యానించారు. దిల్లీలోని ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ద్వైపాక్షిక సంబంధాలు పెంచుకోవాల్సిన తరుణంలో పాక్ చాలా హ్రస్వ దృష్టితో ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. పాక్‌లో భారత మాజీ హైకమిషనర్ టీసీఏ రాఘవన్ మాట్లాడుతూ రెండు దేశాల మధ్య జరిగే వాణిజ్యం చాలా తక్కువని, అందువల్ల పాక్ నిర్ణయంతో నష్టం లేదని చెప్పారు.

# పసిడి పంటలపై వడ్డీ పోటు

(మొదటి పేజీ తరువాయి)

దీనిని 'రుణ పరిమితి'(స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) అని పిలుస్తారు. దీని ప్రకారం రైతు.. భూమిలో వేసే పంటను చూసి బ్యాంకు రుణం ఇవ్వాలి. మళ్లీ అదే రైతు బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకుంటే దానిని ఇకపై పంటరుణం కింద చూపకూడదు. అలాగే రైతుకు పంటరుణాన్ని 'కిసాన్ క్రెడిట్ కార్డు'(కేసీసీ) పేరుతోనే ఇవ్వాలని, ఈ ఖాతాకు రైతు ఆధార్ సంఖ్యను తప్పనిసరిగా అనుసంధానం చేయాలని కేంద్రం పేర్కొంది. అలా చేస్తేనే వడ్డీ రాయితీ లభిస్తుందని తెలియజేసింది. ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి బ్యాంకులిచ్చిన పంటరుణాలకు కూడా ఇది వర్తిస్తుందని వివరించింది.

### గడువులోగా బకాయి కట్టకపోతే వడ్డీ రాయితీ ఉండదు

బ్యాంకు నుంచి పంటరుణం తీసుకుని గడువులోగా చెల్లించకపోతే వడ్డీ రాయితీ ఉండదని కూడా కేంద్రం స్పష్టం చేసింది. రుణం తీసుకున్న తేదీ నుంచి ఏడాదిలోగా తిరిగి చెల్లిస్తేనే నిర్దిష్ట గడువులోగా కట్టినట్లు. ఈ రుణానికి బ్యాంకులు 7 శాతం వడ్డీ వసూలు చేస్తాయి. ఇందులో 3 శాతాన్ని కేంద్రం.. బ్యాంకుకు చెల్లిస్తుంది. దీనినే వడ్డీ రాయితీ అని పిలుస్తారు. గడువులోగా చెల్లించని వారికి ఎట్టి పరిస్థితుల్లో ఈ రాయితీని ఈ ఏడాది నుంచి ఇచ్చేదిలేదని పేర్కొంది. తెలంగాణలో 'వడ్డీ లేని రుణం'(వీఎల్‌ఆర్) పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నందున 7 శాతం వడ్డీలో కేంద్రం 3 శాతం ఇస్తే రాష్ట్రం మిగిలిన 4 శాతాన్ని కడుతోంది. ఇంతకాలం బంగారం తాకట్టు పెట్టుకుని ఇచ్చే పంట రుణాలు కూడా ఇందులో ఉన్నాయి.

### అధిక భారం పడుతుందనేనా..

గతేడాది వరకూ ఒక్కో రైతుకు గరిష్ఠంగా రూ.లక్ష వరకూ పంటరుణం తీసుకున్న వారికే వడ్డీ రాయితీ ఇచ్చేవారు. ఈ ఏడాది నుంచి ఈ పరిమితిని రూ.3 లక్షలకు కేంద్రం పెంచింది. దేశంలో 80 శాతానికి పైగా రైతులకు ఐదు ఎకరాల్లోపే భూమి ఉంది. వాటిలో వేసే పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఎకరానికి రూ.35 వేలకు మించి బ్యాంకులు రుణాలు ఇచ్చే పరిస్థితులు లేవు. ఐదు ఎకరాలకు గరిష్ఠంగా రూ.2 లక్షలలోపే పంటరుణం అందుతుంది. ఎక్కువ మంది రైతులు ఈ పంట రుణం తీసుకున్న తరువాత తిరిగి బంగారం తాకట్టు పెట్టి వ్యవసాయ రుణంగా తీసుకుని దానిపై కూడా వడ్డీ రాయితీ పొందే అవకాశం ఉంది. ఆ పరిస్థితిని నిలువరించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోందని బ్యాంకు ఉన్నతాధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

### బ్యాంకులకు చెక్ పెట్టాలనే....

వాణిజ్య బ్యాంకులు ఇచ్చే వ్యవసాయ రుణాల్లో 25 శాతానికి పైగా బంగారం తాకట్టు రుణాలే ఉంటున్నట్లు కేంద్రం అధ్యయనంలో తేలినట్లు సమాచారం. రైతు పంట వేస్తే ఎలాంటి పూచీకత్తు అడగకుండా రూ.లక్ష వరకూ పంటరుణం ఇవ్వాలనే నిబంధన ఉంది. ప్రతి బ్యాంకు ఇచ్చే రుణాల్లో 18 శాతం వరకూ వ్యవసాయ రుణాలు ఉండాలనే మరో నిబంధన ఉంది. కొన్ని బ్యాంకులు రైతుల నుంచి పూచీకత్తుగా బంగారం తీసుకుని రుణాలిచ్చి వాటినే వ్యవసాయ రుణాలుగా చూపుతున్నాయి. బంగారాన్ని వ్యవసాయ రుణం జాబితా నుంచి తొలగిస్తే బ్యాంకులు వాస్తవంగా పంటరుణం ఎంత ఇస్తున్నాయో తెలుస్తుందని కేంద్రం భావించి ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.


New Batch Starts on : 9th Aug. for
JLM|ECET
Junior Linemen(SPDCL) & Diploma Subjects
SUB-ENGG. SAIMEDHA
Koti, Hyd. 9246212138

విజేతకాంపిటీషన్స్ vijetacompetitions.net
పక్షపత్రిక రూ. 30 సం॥ చందా రూ.700
ఎ.పి. గ్రామ/వార్డు సచివాలయం సెక్రటరీస్
జనరల్ స్టడీస్ & మెంటల్ ఎబిలిటీ TM, EM రూ. 369, 399
టాప్ 29 మోడల్ పేపర్స్ రూ. 149, 169 ANM/MPHA Rs. 389
DIGITAL ASSISTANT Rs.499, VILLAGE SURVEYOR, VRO Gr-II Rs. 299
SANITATION & ENVIRONMENT Rs.399, ENGINEERING ASSISTANT, AMENITIES SECRETARY Rs. 319
WARD WELFARE & DEVELOPMENT (GRADE-II) Rs. 319
EDUCATION & DATA PROCESSING SECRETARY Rs. 329
PART-A TOP 31 MP Rs.99 కరెంట్ అఫైర్స్ రూ. 110, 159
9963293399 | 9963511135

IAS / IPS
ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు | IAS/IPS శిక్షణ
డైరెక్ట్ IAS శిక్షణ అడ్మిషన్స్ జరుగుతున్నవి
CHALLENGER JUNIOR & DEGREE COLLEGE
CIVIL SERVICES ACADEMY
MOINABAD, HYDERABAD.
8340960001, 02, 03, 04, 05
mediaplusgroup.in

S.I. / కానిస్టేబుల్స్
Intensive 1 Year Coaching
రాష్ట్రస్థాయి నెం.1
ప్రతివారం గ్రాండ్ టెస్ట్ ఫ్యాకల్టీలచే అత్యుత్తమ శిక్షణ
A1 ACADEMY
SI / CONSTABLES / GROUPS / TET-CUM-TRT / BANKS
RTC'X' ROAD, HYDERABAD
8074629993 / 8125401912


తీరం దాటిన వాయుగుండం..

## నేడు భారీ వర్షాలు

ఈనాడు, హైదరాబాద్: బంగాళాఖాతం వాయవ్య ప్రాంతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం బుధవారం ఒడిశాలోని బాలాసోర్ వద్ద తీరం దాటింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణించి క్రమంగా బలహీనపడుతుందని వాతావరణ అధికారి రాజారావు తెలిపారు. గురువారం తెలంగాణలో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. గత రెండు రోజులుగా రాష్ట్రమంతా విస్తారంగా వానలు కురుస్తున్నాయి.

## నేడు 9 పార్లమెంటరీ నియోజకవర్గాల సమావేశం

- టీపీసీసీ ప్రకటన

హైదరాబాద్, న్యూస్‌టుడే: మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా పార్టీ శ్రేణులను సమాయత్తపరిచేందుకు గురువారం 9 పార్లమెంటు నియోజకవర్గాల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ వర్గాలు ప్రకటించాయి. గాంధీభవన్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరవుతారు.

# రెండు,మూడు రోజుల్లో శ్రీశైలం గేట్ల ఎత్తివేత!

(మొదటి పేజీ తరువాయి)

గోదావరిలో ఎగువన ఉన్న సింగూరు, నిజాంసాగర్, శ్రీరామసాగర్‌లోకి ప్రవాహం లేకపోగా, కృష్ణాలో దిగువన ఉన్న రిజర్వాయర్లలోకి ప్రవాహం లేదు. ఆలమట్టిలోకి ప్రవాహం పెరుగుతుండటంతో నారాయణపూర్ నుంచి నీటి విడుదల పెరిగింది. ఈ నీటితోపాటు భీమా నది నుంచి వచ్చే ప్రవాహంతో మరికొన్ని రోజులు జూరాల నుంచి శ్రీశైలంలోకి వరద ప్రవాహం కొనసాగనుంది. శ్రీశైలం నిండటానికి మరో 65 టీఎంసీలు అవసరం. ప్రస్తుతం కుడి, ఎడమ విద్యుత్తు కేంద్రాల ద్వారా నాగార్జునసాగర్‌కు అదేవిధంగా పోతిరెడ్డిపాడు, హంద్రీనీవా, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల ద్వారా కలిపి 82వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు. ఎప్పుడు శ్రీశైలం గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయాలన్నది గురువారం సాయంత్రం సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని సంబంధిత చీఫ్ ఇంజినీర్ నారాయణరెడ్డి తెలిపారు. ఎగువ నుంచి వచ్చే ప్రవాహాన్ని బట్టి శుక్రవారం తర్వాత ఎప్పుడైనా శ్రీశైలం గేట్లు ఎత్తే అవకాశం ఉంది. దిగువన నాగార్జునసాగర్, పులిచింతల ఖాళీగా ఉన్నాయి. పట్టిసీమ ద్వారా మళ్లించే నీటిని కృష్ణాడెల్టాకు ఇస్తున్నారు. ప్రాణహిత నుంచి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో మేడిగడ్డ బ్యారేజీ నుంచి మూడున్నర లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఇంద్రావతి, శబరి నదుల నుంచి కూడా భారీగా ప్రవాహం ఉంది. ప్రస్తుత వరద ప్రవాహంతో కృష్ణాబేసిన్‌లో జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల మీద ఆధారపడిన ఆయకట్టు పరిస్థితి ఆశాజనకంగా మారింది. తుంగభద్రలోకి కూడా క్రమంగా వరద ప్రవాహం పెరుగుతోంది.

### భద్రాద్రి జిల్లాలో పొంగిపొర్లుతున్న వాగులు

ఈనాడు, ఖమ్మం: కొన్ని రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలతో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో వాగులు పొంగిపొర్లుతున్నాయి. పలు మండలాల్లో అనేక గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి. భద్రాచలం వద్ద బుధవారం ఉదయం 7 గంటలకు 39.2 అడుగుల మేర ప్రవహించిన గోదావరి రాత్రి 10.15 గంటలకు 43 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువన ఛత్తీస్‌గఢ్‌లో వర్షాలు కురుస్తుండటంతో చర్ల మండలంలోని తాలిపేరు జలాశయానికి 1.60 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. అంతేమేర జలాశయం నుంచి బయటకు వదులుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతూరు మండలం చట్టి సమీప రహదారిపై గోదావరి వరద వచ్చి చేరింది. ఫలితంగా చట్టి-ఛత్తీసగఢ్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని జలాశయానికి ఇన్‌ఫ్లో 22 వేల క్యూసెక్కులు వస్తుండగా.. అవుట్‌ఫ్లో 15 వేల క్యూసెక్కులుగా ఉంది. మణుగూరు పట్టణంలో లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి.

**కృష్ణాగోదావరి బేసిన్లలోని ప్రాజెక్టుల్లో బుధవారం నీటి నిల్వలు, ప్రవాహాల వివరాలు**

| ప్రాజెక్టు పేరు | పూర్తిస్థాయి నీటినిల్వ (టీఎంసీల్లో) | ప్రస్తుత నీటినిల్వ (టీఎంసీల్లో) | వస్తున్న ప్రవాహం (క్యూసెక్కుల్లో) | దిగువకు విడుదల (క్యూసెక్కుల్లో) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 94.93 | 3,62,875 | 4,00,217 |
| నారాయణపూర్ | 37.64 | 26.54 | 3,60,000 | 4,65,000 |
| జూరాల | 9.66 | 7.33 | 3,05,000 | 3,00,000 |
| తుంగభద్ర | 100.86 | 40.14 | 40,781 | 1042 |
| శ్రీశైలం | 215.81 | 145.50 | 3,41,512 | 82,857 |
| నాగార్జునసాగర్ | 312.05 | 132.69 | 55,554 | 858 |
| పులిచింతల | 45.77 | 1.01 | 0 | 0 |
| ప్రకాశం బ్యారేజీ | 3.07 | 2.89 | 10,389 | 10,389 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| సింగూరు | 29.91 | 0.47 | 20 | 20 |
| నిజాంసాగర్ | 17.80 | 0.14 | 25 | 10 |
| శ్రీరామసాగర్ | 90.31 | 9.36 | 6,240 | 274 |
| కడెం | 7.60 | 6.63 | 6,042 | 5,124 |
| ఎల్లంపల్లి | 20.18 | 19.62 | 51,006 | 27,840 |
| మేడిగడ్డ | 16.17 | 3.00 | 3,50,000 | 3,50,000 |
| ధవళేశ్వరం | 2.93 | 3.18 | 10,62,488 | 10,62,488 |

ఈనాడు మహాత్ముడి 150వ జయంతి వేడుకలు 1869 - 2019

### విశ్వాసంతోనే ఐక్యత

హిందువులు దేశంలోని భిన్న జాతులు, వర్గాల మధ్య ఐక్యత సాధించాలని బలంగా కాంక్షిస్తుంటే.. ముందు మైనారిటీలను విశ్వసించాలి, అందుకు కావాల్సిన ధైర్యాన్ని ప్రోది చేసుకోవాలి!

– మహాత్మా గాంధీ

### గ్రహం అనుగ్రహం

8–8–2019 గురువారం

శ్రీ వికారి నామ సం॥రం॥ దక్షిణాయనం
వర్ష రుతువు; శ్రావణ మాసం; శుక్ల పక్షం
అష్టమి: మ.3-23 తదుపరి నవమి
విశాఖ నక్షత్రం: రా.2-41 తదుపరి అనూరాధ
అమృత ఘడియలు: సా.6-09 నుంచి 7-42 వరకు
వర్జ్యం: ఉ.8-50 నుంచి 10-23 వరకు
దుర్ముహూర్తం: ఉ.9-58 నుంచి 10-49 వరకు
తిరిగి మ.3-03 నుంచి 3-54 వరకు
రాహుకాలం: మ.1-30 నుంచి 3-00 వరకు
సూర్యోదయం: ఉ.5-44; సూర్యాస్తమయం: సా.6.27


Real Time Governance Society (RTGS)
Government of Andhra Pradesh
Block 1, AP Secretariat, Velagapudi, Guntur

Request for Proposal - Call Notice for

1. Real Time Governance Society invites Request for Proposals (RFP) for "Selection of suppliers for supply of equipment to the Village volunteers in the State of Andhra Pradesh".
(i) Equipment set 1: Finger Print Scanner + Iris Scanner
(ii) Equipment set 2: Handheld Device + GSM SIMs
2. The main objective of this RFP is to select eligible supplier (s) for supply of above mentioned equipment to Village/ Ward Volunteers and Village/ Ward Secretariat functionaries in Andhra Pradesh, along with support for a period of 3 Years.
Time Schedule of Proposal related various events:

| Description | Date and Time |
|---|---|
| Release of Request for Proposal (RFP) | Thursday, August 8th, 2019 11:00 hrs. |
| Last Date for Submission of online Questions by bidders | Monday 12th August 2019, 5:00 PM hrs. |
| Pre-Bid Conference | Tuesday 13th August 2019, 11:00 hrs. O/o 4th Floor, Commissioner Panchayat Raj, Tadepalli, Guntur (Dt) |
| Date of Issue of Clarifications | Thursday 15th August 2019, 5:00 PM hrs. |
| Last Date for Submission of bids | Wednesday 28th August 2019, 3:00 PM hrs. |
| RFP Document Cost | Rs. 5,00,000 (in words five lakhs only) |

Issued by
Real Time Governance Society (RTGS)
On behalf of Commissioner, Panchayat Raj and Rural Development Department ("PRRD") and Commissioner, Municipal Administration and Urban Development ("MAUD"), Government of Andhra Pradesh.
The complete set of bid documents is available online on the below mentioned websites from 08-Aug-2019 at 2.00 PM, IST onwards.
(i) http://www.rtgs.ap.gov.in/ - RTGS website
(ii) http://www.apeprocurement.gov.in - AP eProcurement website
Sd/- CEO, RTGS
DIPR No. 82PP/CL/Advt/1/1/2019-20


# చైనా పరికరాలతో హ్యాకింగ్ ముప్పు

ఈనాడు, హైదరాబాద్: చైనా వ్యాపార వర్గాలు ఆ దేశ ప్రభుత్వానికి ఏజెంట్లుగా మారాయని.. ప్రజల గోప్యత సమాచారాన్ని నెట్‌వర్క్ ద్వారా చేరవేస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయని అమెరికా ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ (ఎఫ్‌సీసీ) మాజీ కమిషనర్ హరోల్డ్ ఫుర్చ్‌గాట్‌రోత్ తెలిపారు. చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని కంపెనీ ద్వారా తయారవుతున్న 5జీ నెట్‌వర్క్ పరికరాలు తేలికగా హ్యాకింగ్‌కు గురయ్యేలా ఉన్నాయని పేర్కొన్నారు. చైనా నుంచి దిగుమతి చేసుకునే 5జీ పరికరాలతో జాతీయ భద్రతకు సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని, ఈ విషయంలో భారత్ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అమెరికాలో హువావే కంపెనీకి చెందిన నెట్‌వర్క్ పరికరాలను మాత్రమే నిషేధించామని, ఆ సంస్థ తయారు చేసే విడిభాగాలను కాదని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో మంథన్ ఆధ్వర్యంలో 'చైనా 5జీ, భారత రక్షణ' అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. "భారత్, అమెరికా వంటి ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రజల సమాచారాన్ని రోజువారీ పరిశీలించవు. కానీ చైనాలో ఈ పరిస్థితి దారుణంగా ఉంది. భారత్‌లో ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంది. ప్రస్తుతమున్న 4జీ స్థానంలో అత్యంత వేగవంతమైన 5జీ అందుబాటులోకి రానుంది. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయి. సాంకేతిక జీవన ప్రమాణాలు పెరగనున్నాయి. వేర్వేరు రంగాల్లో ఈ సాంకేతిక విప్లవం విస్తరించనుంది. 5జీ నెట్‌వర్క్ పరికరాలు తయారు చేసే సంస్థ చైనా ప్రభుత్వ భాగస్వామి. ఈ కంపెనీ నెట్‌వర్క్ పరికరాలతో భద్రతపరమైన సమస్యలు ఎదురుకానున్నాయి. వీటి ద్వారా సమాచారాన్ని తేలికగా హ్యాక్ చేసే అవకాశముంది" అని వివరించారు.

# ఆసుపత్రుల్లో నేడు వైద్య సేవల బంద్

(మొదటి పేజీ తరువాయి)

సేవలను మినహాయిస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ఎంసీ బిల్లుతో వైద్య రంగంపై తీవ్ర ప్రభావం పడనుందని, వైద్య విద్య కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య రంగం రాష్ట్రం చేతిలో 75 శాతం ఉండగా.. కేంద్రం చేతిలో 25 శాతం మాత్రమే ఉందని, కేంద్రం మొత్తం తన గుప్పిట్లోకి తీసుకుని కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా బిల్లులో మార్పులు తెచ్చిందని ఆయన విమర్శించారు. కన్వీనర్ కోటా కింద 50 శాతం ఉన్న సీట్లను 15 శాతానికి కుదించి పేద, మధ్య తరగతి వారికి వైద్య వృత్తిని పూర్తిగా దూరం చేస్తుందన్నారు. తెలంగాణ ప్రైవేటు ఆస్పత్రులు, నర్సింగ్‌హోమ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా.రవీందర్‌రావు మాట్లాడుతూ.. చిన్న ఆసుపత్రి ఏర్పాటుకు 25 ప్రభుత్వ సంస్థల నుంచి అనుమతులు పొందాల్సి ఉంటోందన్నారు. జూనియర్ వైద్యుల సంఘం అధ్యక్షులు డా.నరేష్, నిమ్స్ విభాగం అధ్యక్షులు డా.శ్రీనివాస్ మాట్లాడుతూ.. బంద్‌లో భాగంగా తాము అత్యవసర సేవల్లోనూ పాల్గొనబోమని ప్రకటించారు. సమావేశంలో ఐఎంఏ గౌరవ అధ్యక్షులు ఎస్ఎస్ యాదవ్, నగర అధ్యక్షులు డా.సురేందర్‌గౌడ్, గాంధీ ఆసుపత్రి జూడాల ప్రతినిధి డా.ఫణి, జనవిజ్ఞాన వేదిక ఆరోగ్య విభాగం కన్వీనర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాజరు బాగా ఉన్న బాలికలకు సైకిళ్లు

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలికలలో తరగతి హాజరు బాగా ఉన్నవారికి సైకిళ్లు అందించేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంటోంది. కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్‌ఆర్) కింద ముందుకు వచ్చే కంపెనీల ప్రతినిధులను విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి సంప్రదిస్తున్నారు. ఈ నెలను హాజరు మాసోత్సవంగా ప్రకటించినందున, 100 శాతం హాజరున్న బాలికలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. బడుల బాగుదలకు అనువుగా సంస్థలతో పాటు వ్యక్తిగతంగానూ విరాళాల స్వీకరణకు పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించడం తెలిసిందే. కార్యదర్శి ప్రతి రోజూ ఒక్కో కంపెనీ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, బడులకు నిధుల కేటాయింపు కోరుతున్నారు. ఇప్పటికే ఎల్‌వీసీ, ఐకియా, తదితర సంస్థలతో చర్చించారు. గచ్చిబౌలిలో ఫర్నిచర్ షోరూమ్ నడుపుతున్న ఐకియా..రంగారెడ్డి జిల్లాలోని బడులకు ద్యూయల్ డెస్కులిస్తామని బుధవారం చర్చల్లో ముందుకొచ్చినట్లు తెలిసింది. విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో వంద కంపెనీల ప్రతినిధులతో సమావేశం జరగనుంది. గతేడాది పూర్తిశాతం హాజరున్న బాలికలకు కొందరు కలెక్టర్లు సైకిళ్లు అందిస్తున్నారని కార్యదర్శి 'ఈనాడు'కు తెలిపారు.

### వాతావరణం

| ప్రాంతం | గరిష్ఠ | కనిష్ఠ |
|---|---|---|
| నెల్లూరు | 37.0 | 28.0 |
| ఖమ్మం | 37.0 | 24.0 |
| తిరుపతి | 35.8 | 27.6 |
| కడప | 35.0 | 28.0 |
| అనంతపురం | 33.3 | 26.2 |
| ఒంగోలు | 32.9 | 27.3 |
| నల్గొండ | 30.8 | 24.2 |
| విజయవాడ | 30.7 | 25.1 |
| కర్నూలు | 30.6 | 25.2 |
| గుంటూరు | 30.2 | 26.1 |
| శ్రీకాకుళం | 30.0 | 26.0 |
| సూర్యాపేట | 30.0 | 25.0 |
| నిజామాబాద్ | 28.9 | 23.2 |
| ఆదిలాబాద్ | 28.8 | 24.2 |
| నరసాపురం | 28.1 | 24.1 |
| మహబూబ్‌నగర్ | 28.0 | 24.0 |
| హైదరాబాద్ | 28.0 | 22.9 |
| హన్మకొండ | 27.3 | 24.0 |
| విశాఖపట్నం | 27.2 | 24.8 |
| రామగుండం | 26.4 | 24.0 |
| మెదక్ | 25.1 | 21.0 |

## ప్రణాళికల పునశ్శుద్ధి

కూర్చుని తింటే ఎంత పెద్దకొండలైనా కరిగిపోతాయన్నది జీవన సత్యాన్ని చాటే సామెత. ఎడాపెడా వాడకం పెచ్చరిల్లి అంతకంతకు నిల్వలు తరిగిపోతున్న సంప్రదాయ ఇంధన వనరుల ఉదంతమే అందుకు గొప్ప ఉదాహరణ. భారత్ సహా ఎన్నో దేశాలు దశాబ్దాలుగా శిలాజ ఇంధనాలు, లోహఖనిజాలను విపరీతంగా వాడుతుండటం తెలిసిందే. దేశంలోనే వాటి వినియోగం నాలుగున్నర దశాబ్దాల వ్యవధిలో ఆరు రెట్లయింది. 1970నాటికి 118 కోట్ల టన్నుల మేర నమోదైన సంప్రదాయ ఇంధన వనరుల వినిమయం 2015నాటికే 740 కోట్ల టన్నులకు ఎగబాకింది. 2030 సంవత్సరానికల్లా అంతకు రెండింతలు కానుందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా సగటున ఎకరం నేలనుంచి 450 టన్నులదాకా వనరులు వెలికితీస్తుండగా, దేశీయంగా అలా తోడేస్తున్న రాశి ఎకాయెకి 1,580 టన్నులు. కోబాల్ట్, రాగి, లిథియం వంటివి నూరుశాతం దిగుమతి చేసుకుంటున్న భారత్, ముడిచమురు అవసరాల్లో 80 శాతం దాకా విదేశాలపైనే ఆధారపడుతోంది. ఈ పరాధీనత కొనసాగినన్నాళ్లు దిగుమతుల బిల్లు ఏటేటా తడిసి మోపెడు కాక తప్పదు. చమురు, బొగ్గు అనేముంది- వివిధ శిలాజ ఇంధనాలు, లోహఖనిజాల విచ్చలవిడి వినియోగంతో పర్యావరణ విధ్వంస తీవ్రతను గుర్తెరిగిన ఎన్నో దేశాలు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తున్నాయి. ప్రణాళికాబద్ధంగా పునరుత్పాదక ఇంధన సామర్థ్యం పెంచుకుంటున్నాయి. సొంత అవసరాల్లో 85శాతం మేర సౌర, పవన విద్యుత్తుపైనే జర్మనీ ఆధారపడుతుండగా- చమురు నిల్వలకు పేరుపడ్డ యూఏఈ, బహ్రెయిన్ వంటి గల్ఫ్ దేశాలు సైతం పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మొగ్గుతున్నాయి. 2022 నాటికి పునర్వినియోగ ఇంధన వనరులతో 175 గిగావాట్ల (ఒక గిగావాట్ లక్ష మెగావాట్లకు సమానం) ఉత్పత్తిపై గురిపెట్టిన భారత ప్రభుత్వం తాజాగా జాతీయ ఇంధన సామర్థ్య విధాన ముసాయిదా విడుదల చేసింది. జాతీయాదాయంలో నాలుగోవంతుకు దోహదపడే ఏడు రంగాల్లో ఆరు సూత్రాల(తగ్గింపు, పునర్వినియోగం, రీసైక్లింగ్, డిజైన్ మార్పు, పునరుత్పత్తి, పునరుద్ధరణ)తో మూడేళ్ల కార్యాచరణ ప్రణాళికను అది ప్రతిపాదిస్తోంది!

ఇంధన రంగానికి సంబంధించి ఇండియాను ఇప్పుడు జంట సవాళ్లు పట్టి పీడిస్తున్నాయి. ఒకవైపు హరాయించుకుపోతున్న సహజ వనరులు సంక్లిష్ట భవిష్యత్తును సూచిస్తుండగా- భూక్షయం, వాయుకాలుష్యం, జలసంక్షోభాలకు దీటుగా వ్యర్థాల సమస్య పర్యావరణ సవాళ్లు విసురుతూ తీవ్రంగా ఆందోళనపరుస్తోంది. భారత్‌లో 2025నాటికి ప్రతి రోజూ 3.77 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తవుతాయని ఆ మధ్య ప్రపంచబ్యాంకు మదింపు వేసింది. దేశవ్యాప్తంగా పురపాలక సంస్థలు సేకరిస్తున్న వివిధ రకాల చెత్తలో పరిశుద్ధీకరణ, పునర్వినియోగ ప్రక్రియలకు నోచుకుంటున్నది 22-28 శాతమేనని లోగడ అంగీకరించిన కేంద్రం, వ్యర్థాల నిర్వహణను జాతి శ్రేయస్సాధకంగా మలచాలని తలపోస్తోంది. వాస్తవానికి నాలుగు వేలకుపైగా నగరాలు, పట్టణాల్లో ఘనవ్యర్థాల శుద్ధికి సదుపాయాలు ఏర్పరచి చెత్తనుంచి విద్యుత్, ఎరువుల ఉత్పత్తి చేపట్టాలని సుమారు మూడేళ్ల క్రితమే ప్రణాళికలు రచించినా- అవి బాలారిష్టాల దశ దాటనేలేదు. మిథనాల్ దన్నుతో చైనా, బ్రెజిల్ వంటివి పెట్రో దిగుమతుల భారం నుంచి భారీ ఉపశమనం పొందగలుగుతున్నాయి. దేశంలో తడిచెత్త- వ్యర్థ జలాల నుంచి బయోగ్యాస్, బొగ్గు నుంచి మిథనాల్, పునరుత్పాదక వనరుల ద్వారా ఉత్పత్తయ్యే ఉదజని (హైడ్రోజన్)తో నడిచే కారు... తదితరాలపై అడపాదడపా కథనాలు వెలువడుతున్నా- విస్తృత సమర్థ కార్యాచరణ ఎండమావినే తలపిస్తోంది. ఉక్కు, అల్యూమినియం, సోలార్, మోటార్, ప్లాస్టిక్, విద్యుత్-ఎలెక్ట్రానిక్, నిర్మాణ రంగాలవారీగా వ్యర్థాల నిర్వహణలో నిర్ణీత కాలావధిలో నిర్దిష్ట మార్పును లక్షిస్తున్న నూతన ముసాయిదా వ్యూహాలు వినసొంపుగా ఉన్నాయి. మునుపటి వైఫల్యాలు పునరావృతం కాకుండా తీసుకుంటామంటున్న జాగ్రత్త చర్యల మాటున ధ్వనిస్తున్న రుసుముల వడ్డన యోచన- సర్కారీ బాణీలో మార్పును ప్రస్ఫుటీకరిస్తోంది.

తుక్కు, చెత్త, వ్యర్థాలు- పేరు ఏదైనా వాటిని ఉపయోగించి పునర్వినియోగార్హ వస్తువుల తయారీలో స్వీడన్, పోలాండ్, ఎస్తోనియా ప్రభృత దేశాలు సమున్నత ప్రమాణాలు నెలకొల్పుతున్నాయి. జర్మనీ, జపాన్ వంటివి సాంకేతిక ప్రజ్ఞతో రీసైక్లింగ్ అద్భుతాలు సృష్టిస్తుండగా- పురపాలక ఘనవ్యర్థాల నిర్వహణలో ఆస్ట్రియా, తైవాన్, సింగపూర్ లాంటివి విశేషంగా రాణిస్తున్నాయి. యూకేలో ఓ అంకుర సంస్థ ప్లాస్టిక్ రహదారుల నిర్మాణంతో అబ్బురపరుస్తోంది. ప్రతిపాదిత ఎన్ఆర్ఈఏ (జాతీయ వనరుల సామర్థ్య సంస్థ), తోడుగా వ్యవహరిస్తుందంటున్న వివిధ మంత్రిత్వశాఖల సంఘం- ఇతర దేశాల అనుభవాల నుంచి స్వీకరించదగ్గ పాఠాలెన్నో ఉన్నాయి. వ్యర్థాల నిర్వహణకు సంబంధించి 2000 సంవత్సరంలో రూపొందించిన నిబంధనల్ని, 2016లో క్రోడీకరించిన విధివిధానాలను ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదని సర్వోన్నత న్యాయస్థానం నిరుడు ధర్మాగ్రహం వెలిగక్కింది. కొత్త ముసాయిదాలో పొందుపరచిన సూత్రావళికీ అటువంటి దుర్గతి దాపురించనివ్వని పటిష్ఠ యంత్రాంగాన్ని తీర్చిదిద్ది, అన్ని అంచెల్లో జవాబుదారీతనం మప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం భుజస్కంధాలపై ఉంది. ఎన్నో దేశాలు చెత్తనుంచి కాసులు పిండుకుంటూ, ఇంధనావసరాలూ తీర్చుకొంటుండగా- పునశ్శుద్ధి, నిర్వహణ గాడితప్పి ఇండియాలో క్యాన్సర్, ఉబ్బసం లాంటి 22 రకాల వ్యాధులు కోరచాస్తున్నాయని ప్రపంచ ఆరోగ్యసంస్థే ఆక్షేపించింది. ఆ అప్రతిష్ఠను తుడిచిపెట్టేందుకు మూడేళ్ల ప్రణాళికను ప్రతిపాదిస్తున్న ముసాయిదా, పదేళ్ల దరిమిలా సాఫల్య వైఫల్యాల్ని గణించి పరిస్థితిని సమీక్షించాలంటోంది. ఇంధన భద్రతను పెంపొందించే పరిశోధనలు, వ్యర్థాలపై సమర్థ వ్యూహాల అమలు నిరంతర చైతన్య ప్రవంతిగా సాగే వాతావరణమే- హరిత భారతావనిని ఆవిష్కరించగలిగేది!

# వట్టిపోతున్న ఉపాధి హామీ!



- వేతనాలు నామమాత్రం
- అమలు కాని వందరోజుల నిబంధన
- పేదరికం తగ్గుతోందంటున్న కేంద్రం
- పథకానికి చాపచుట్టే యోచన?

జాతీయ ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్లు ఖర్చుపెడుతున్నప్పటికీ, బడుగు వర్గాలకు అది భరోసా ఇవ్వలేకపోతోంది. వేతనాన్ని లెక్కించే విధానం లోపభూయిష్ఠం కావడంవల్ల కూలీల చేతికొచ్చే పైకం చాలా స్వల్పంగా ఉంటోంది. ఆ నామమాత్ర వేతనాలను సైతం సకాలంలో చెల్లించకపోతున్నారు. చొరవగా ముందుకొచ్చినవారికి పనులూ చూపించలేకపోతున్నారు. అవినీతి, అక్రమాల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ముసిరిన సమస్యలను పరిష్కరించి, పథకాన్ని గాడిలో పెట్టాల్సిన కేంద్రం ఉపాధి హామీ మనుగడనే ప్రశ్నార్థకం చేసే యోచనలో ఉన్నట్లు మాట్లాడుతోంది. పేదరికం అంతర్ధానం అవుతున్నందువల్ల ఈ పథకం అట్టేకాలం ఉండనక్కర్లేదని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ అంటున్నారు. అసలు పేదలంటే ఎవరో ఇప్పటికీ సరైన నిర్వచనమే లేని పరిస్థితుల్లో, ఇలాంటి వ్యాఖ్యలు పుండుమీద కారం చల్లినట్లు అవుతున్నాయి. దేశవ్యాప్తంగా 26 కోట్ల బడుగు జీవులు మెరుగైన వేతనాల కోసం ఎదురుచూస్తున్నందువల్ల వారిని సాంత్వనపరచే చర్యలకు ఉపక్రమించాలి. నిర్వహణ యంత్రాంగాన్ని సరైన దారిలో నడిపిస్తూ, రాష్ట్రాలూ తమవంతు బాధ్యతలు నిర్వర్తించాలి. దేశంలో పెచ్చరిల్లిన దారిద్ర్యం, అసమానతలపై వెల్లువెత్తిన ఆందోళనల ఫలితంగానే 2005లో ఉపాధి హామీ చట్టం అవతరించింది. జాబ్‌కార్డులు కలిగి ఉన్నవారు ముందుకొచ్చినప్పుడు చట్ట ప్రకారం 15 రోజుల్లో పనులు చూపాలి. పని పూర్తయిన 15 రోజుల్లో వేతనాలు చెల్లించాలి. కుటుంబానికి ఏడాదిలో వంద రోజుల పని కల్పించాలి. ఏడాదికి రూ.67 వేలకోట్ల మేర ఖర్చుపెడుతున్నందువల్ల ఉపాధి హామీ పథకం బ్రహ్మాండంగా అమలవుతున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి తరచూ చెబుతుంటారు. సునిశితంగా పరిశీలిస్తే మాత్రం ఆశ్చర్యపరచే విషయాలు వెల్లడవుతాయి. మట్టి పనిచేసే కూలీలకు 2018-19లో దినసరి వేతనం దేశవ్యాప్తంగా సగటున రూ.179 అందగా, తెలంగాణలో రూ.148, ఆంధ్రప్రదేశ్‌లో రూ.198 లభించింది. వేతనాన్ని లెక్కగట్టేందుకు కేంద్రం పరిగణనలోకి తీసుకొనే విధానం సరైనది కాకపోవడం వల్లే ఇంతటి కనిష్ఠ మొత్తాలు చేతికొస్తున్నాయి.

### ముందుకు కదలని దస్త్రం

గ్రామాల్లోని వ్యవసాయ కార్మికులు ఉపయోగించే వస్తువుల ధరల్లోని వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకొని కేంద్ర గణాంక శాఖ ఏటా వినియోగదారుల సూచీ (సీపీఐ-ఏఎల్) రూపొందిస్తుంది. దాని ఆధారంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్రాలవారీగా ఉపాధి కూలీల కనీస వేతనాన్ని ప్రకటిస్తుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు కేంద్రం నిర్ణయించిన కనీస వేతనం ప్రస్తుత 2019-20కి రూ.211. 2018-19లో అది రూ.205. ఏడాది తిరిగేసరికి తెలుగు రాష్ట్రాలకు కేంద్రం పెంచింది ఆరు రూపాయలు మాత్రమే. కేంద్రం వెల్లడించే కనీస వేతనం ఆధారంగానే రాష్ట్రాలు తమవద్ద ఏ తరహా పనికి ఎంత మొత్తం చెల్లించాలనేది నిర్ణయిస్తాయి. తెలంగాణలో చెరువులో పూడికతీతకు ప్రస్తుతం ఒక క్యూబిక్ మీటర్‌కు రూ.137 రేటు ఉంది. అంటే ఒక కూలీ ఓ ఘనపు మీటరు తవ్వితే ఆ మొత్తమే ఇస్తారు. కేంద్రం ప్రకటించిన కనీస వేతనం అందుకోవాలంటే ఆ కూలీ 1.50 ఘనపు మీటర్ల మేర తవ్వాల్సి ఉంటుంది. ఎక్కువ పనిచేసే సత్తువ లేనందువల్ల కూలీలు తమకు చేతనైన మేర మాత్రమే పనులు చేయగలుగుతున్నారు. అందువల్లే తెలంగాణలో సగటు దినసరి వేతనం రూ.148కి పరిమితం అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇది రూ.198గా ఉంది. కేంద్రం అనుసరించే పద్ధతుల్లో మార్పులు వస్తే బడుగు జీవులకు కొంత ఎక్కువ వేతనం లభించే అవకాశం ఉంది. కేంద్రం అనుసరిస్తున్న సీపీఐ-ఏఎల్ స్థానే గ్రామీణ వినియోగదారుల ధరల సూచీని (సీపీఐ-గ్రామీణ) పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సు చేసి చాలా కాలమైంది. వ్యవసాయ కార్మికులే కాకుండా గ్రామీణులంతా ఉపయోగించే వస్తువుల ధరల్లోని వ్యత్యాసాలను గమనంలోకి తీసుకొంటే అది ప్రస్తుత సీపీఐ-ఏఎల్ కంటే మెరుగైన రీతిలో ఉంటుంది. ప్రస్తుతం ఏటా డిసెంబరులో అంచనావేసే సీపీఐ-ఏఎల్‌ను మాత్రమే లెక్కలోకి తీసుకొంటున్నారు. ఇకపై సీపీఐ-గ్రామీణను అనుసరిస్తూ ఏడాదిలోని అన్ని నెలల సగటును గమనంలోకి తీసుకోవాలని కేంద్ర కమిటీ స్పష్టీకరించింది. ఈ సిఫార్సులకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అంగీకరించి సంబంధిత దస్త్రాన్ని ఆర్థిక శాఖకు పంపగా అక్కడది రెండేళ్లకు పైగా పడిఉంది. కొలమానాలు మారితే కేంద్రం ఏటా నిర్ణయించే కనీస వేతనం, దానికి అనుగుణంగా రాష్ట్రాలు



ప్రకటించే పనులవారీ రేట్లలో మార్పులు వస్తాయి. అప్పుడు కూలీలకు మెరుగైన వేతనం లభిస్తుంది. వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల నిర్ణయానికి మాత్రమే సీపీఐ-ఏఎల్‌ను ఉపయోగిస్తుంటారు. కనుక ఉపాధి హామీ కూలీలకు దాన్ని వర్తింపజేయడం ఎంత మాత్రం తగదు!

ఉపాధి హామీ పథకాన్ని సరైన రీతిలో నడిపించేలా తెలుగు రాష్ట్రాలు నడుం కట్టాలి. వేతనాలు సకాలంలో అందని కారణంగా జాబ్‌కార్డులు ఉన్నవారిలో పలువురు ఉపాధి పనులకు వెళ్ళకుండా వలసపోతున్నారనేది వాస్తవం. తెలంగాణలో మొత్తం 1.18 కోట్లమంది పేర్లు నమోదు చేయించుకోగా, 58 లక్షలు (49శాతం) మాత్రమే పనులకు వెళ్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 73 శాతం ఉన్నారు.

చట్ట ప్రకారం వేతనాలను 15 రోజుల్లో ఇచ్చితీరాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే ఇస్తున్నామని కేంద్ర, రాష్ట్రాలు చెబుతున్నా, వాస్తవం మరోలా ఉంది. ఏ గ్రామానికి వెళ్లి అడిగినా నెలల తరబడి పైకం అందడంలేదని వాపోయే బడుగుజీవులే కనిపిస్తారు. పనులను ఆలస్యంగా నమోదు చేయడం, అసలు నమోదే చేయకపోవడం, పనిచేయనివారిని చేసినట్లు చూపడం వంటి అవకతవకలెన్నో సామాజిక తనిఖీల్లో వెలుగు చూస్తున్నాయి. తనిఖీల్లో వెల్లడయ్యే అక్రమాలపైనైనా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు ఉపక్రమిస్తే అవకతవకలు పునరావృతం కావు. తప్పుడు పనులకు పాల్పడినవారిని స్వల్ప జరిమానాలతో విడిచిపెట్టడం వల్ల పెడధోరణులకు అడ్డుకట్ట పడటంలేదు. అడిగినవారికి 15 రోజుల్లో పని చూపకపోతే 16వ రోజు నుంచి నిరుద్యోగ భృతి ఇవ్వడం, వేతన బకాయిలపై వడ్డీ చెల్లింపు వంటి నిబంధనలు ఆచరణలో ఎక్కడా కనిపించవు. వాటిపై సమీక్షలు నిర్వహించిన దాఖలాలూ కానరావు.

### పేదలపాలిట వరం

పేదలంటే ఎవరన్న విషయంలో సరైన నిర్వచనం ఇప్పటికీ లేదు. దీనిపై కమిటీలు ఏర్పాటవుతూనే ఉన్నాయి. పేదరికం అంతర్ధానం అవుతున్నందువల్ల పేదల పథకాలు అక్కర్లేదన్న అంచనాకు ప్రభుత్వం రావడం విడ్డూరం. రాష్ట్రాల అభీష్టాలతో నిమిత్తం లేకుండా కేంద్రం బీఆర్‌జీఎఫ్ (వెనకబడిన ప్రాంతాల గ్రాంట్ ఫండ్) వంటివాటిని రద్దు చేసుకొంటూ రావడం, మరికొన్ని పథకాల్లో రాష్ట్రాలు భరించాల్సిన వాటాల పెంపుదల వంటి కారణాల వల్ల ఉపాధి హామీ రాష్ట్రాలకు ప్రధాన కార్యక్రమంగా మారింది. సీసీ రోడ్ల నిర్మాణం, కందకాల తవ్వకం వంటి పనులను అవి చేపట్టగలుగుతున్నాయి. ఉపాధి హామీని సంస్కరించి వ్యవసాయానికి అనుసంధానం చేయాలంటూ రాష్ట్రాలు ఏళ్ల తరబడి చేస్తున్న విజ్ఞప్తులను పట్టించుకోకుండా ఏకంగా పథకాన్నే ప్రశ్నార్థకం చేసే రీతిలో కేంద్రమంత్రి మాట్లాడటం సహేతుకం కాదు. ఈ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసినట్లయితే కష్టాల్లో ఉన్న రైతులకు ఎంతో మేలు కలుగుతుంది. నాట్లు తదితర పనులకయ్యే ఖర్చులో కొంతమేర రైతు, మిగతా మొత్తాన్ని సర్కారు భరించడమే ఈ అనుసంధానంలోని ప్రధాన ప్రక్రియ. ఆ మేరకు నీతి ఆయోగ్ మూడేళ్ల క్రితమే సిఫార్సు చేసినా, కేంద్రంలో స్పందనే కొరవడింది. రాష్ట్రాల్లో ప్రస్తుతం చేస్తున్న పనుల్లో అత్యధికం వ్యవసాయానికి చెందినవి కాబట్టి ఇక ప్రత్యేకంగా అనుసంధానం ఎందుకనే ప్రశ్న అర్థం లేనిది. కష్టాల నుంచి రైతు గట్టెక్కేందుకు అనుసంధానం ఎంతగానో తోడ్పతుంది. పొలంపనులకు కూలీలు దొరకడంలేదంటూ రైతులు వాపోయే దుస్థితి తప్పుతుంది. వలసలనూ నివారించవచ్చు. ఒక కుటుంబానికి ఏడాదిలో వంద రోజుల పని కల్పించాలనే చట్ట నిబంధన ప్రస్తుతం అపహాస్యం పాలవుతోంది. 2018-19లో జాతీయ స్థాయిలో సగటున ఒక్కో కుటుంబానికి 50 రోజులు, తెలంగాణలో 46, ఆంధ్రప్రదేశ్‌లో 59 రోజులు మాత్రమే పనులు లభించాయి. పని చేసేందుకు బడుగు జీవులు ముందుకువస్తున్నా చట్ట నిబంధనల ప్రకారం ఉపాధిని ఎందువల్ల చూపించలేకపోతున్నారో రాష్ట్రాలు సమీక్షించుకోవాలి. వంద రోజులపాటు పని చూపించని క్షేత్ర సహాయకులపై చర్యలు తీసుకొంటామంటూ ఉత్తర్వులు ఇచ్చినంత మాత్రాన సమస్య పరిష్కారం కాబోదు. సకాలంలో వేతనాలు అందజేయడం చాలా ముఖ్యం. కేవలం కరవు ప్రకటించిన ప్రాంతాలకే పనిదినాల సంఖ్యను కేంద్రం 150కి పెంచుతోంది. అలా కాకుండా ఒక్కో కుటుంబానికి ఏడాదిలో పనిదినాల సంఖ్యను 100 నుంచి 150కి పెంచాలి. అప్పుడు కనీసం వంద రోజులపాటైనా కూలీలకు ఉపాధి చూపడానికి అధికార గణాలు నడుంబిగిస్తాయి. సామాజిక తనిఖీల్లో వెలుగుచూసే అక్రమాలపై ప్రభుత్వాలు దృష్టి సారించి, అందుకు బాధ్యులపై కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కనీస వేతనాన్ని లెక్కగట్టే విధానంలో సత్వర మార్పులూ తేవాలి!

**2018-19లో ఉపాధి హామీ పథకం ముఖచిత్రం**

| అంశం | జాతీయ స్థాయి | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ |
|---|---|---|---|
| పేర్లు నమోదు చేయించుకొన్న కూలీల సంఖ్య(కోట్లలో) | 26 | 1.18 | 1.77 |
| వారిలో పనులకు వస్తున్నవారి సంఖ్య | 11.79 కోట్లు | 58లక్షలు | 86లక్షలు |
| ఏడాదిలో ఒక్కో కుటుంబానికి లభించిన పని దినాలు(సగటు) | 50 | 46 | 58 |
| వంద రోజులు పూర్తిచేసిన కుటుంబాలు(లక్షల్లో) | 52.60 | 2.26 | 8.66 |
| కూలీల్లో మహిళల శాతం | 54 | 62 | 59 |
| లభించిన దినసరి సగటు వేతనం (రూపాయల్లో) | 179 | 148 | 198 |
| మొత్తం ఖర్చు (రూ.కోట్లలో) | 66,728 | 3,185 | 8,313 |

– పిల్లా సాయికుమార్

# కవి పండిత గురుపీఠం

ఉత్తమమైన కవిత్వం అలవడితే సామ్రాజ్యాలను ఆశించవలసిన పనిలేదని సంస్కృతంలో ఒక సూక్తి ఉంది. సాహిత్యం ఒక విశాల సామ్రాజ్యం. దానికి అధినేత మహాకవి. భారతీయ వాఙ్మయంలో ఎందరో సాహితీ సామ్రాజ్య చక్రవర్తులు ఉన్నారు. తెలుగు కవిత్వాన్ని ఊరూరా, వాడవాడలా ఊరేగించి తెలుగు పద్యానికి పట్టాభిషేకం చేయించిన జంట కవిరాజులు- తిరుపతి వేంకట కవులు దివాకర్ల తిరుపతి శాస్త్రి, చెళ్లపిళ్ల వేంకట కవి. చెళ్లపిళ్లవారు తిరుపతి శాస్త్రి కన్నా వయసులో ఏడాది పెద్ద అయినా వారు పరమపదించిన తరవాత మూడు దశాబ్దాలు జీవించారు. ఆ కాలంలోనూ చెళ్లపిళ్లవారి రచనా వ్యాసంగం తిరుపతి వేంకటీయంగానే సాగింది. అవధానాల రూపంలో ఈ జంట కవులు పద్యకవిత్వాన్ని ప్రదర్శనాత్మకమైన కళగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. తెలుగు నేలపై సంచారం చేస్తూ అష్టావధాన, శతావధానాలు నిర్వహించారు. తెలుగునాట వీరు దర్శించని రాజాస్థానాలు లేవు. కాలుమోపని నగరాలు, గ్రామాలు లేవు. ఈ కవుల 'పాండవోద్యోగ విజయాలు' నాటకం పేరు చెప్పగానే తెలుగువారు ఆత్మీయంగా పులకరిస్తారు. ఈ నాటక పద్యాలు పండిత, పామరుల నాలుకపై నర్తిస్తాయి. వీరిద్దరూ చర్ల బ్రహ్మయ్య శాస్త్రి శిష్యులు. వీరు మహాకవులు, బహుగ్రంథకర్తలు, శాస్త్రద్రష్టలు, తాత్త్వికులు, లోకజ్ఞులు.

వేంకటశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా కడియంలో 8-8-1870న జన్మించారు. తల్లిదండ్రులు చంద్రమ్మ, కామయ్యలు. వీరికి తల్లిదండ్రులు పెట్టిన మొదటి పేరు వేంకటాచలం. బాల్యంలో బడికి వెళ్లకుండా తోటి పిల్లలతో గోళీలు, కోతి కొమ్మచ్చి ఆడుకుంటూ విచ్చలవిడిగా తిరిగినా, కాలక్రమంలో బుద్ధి కలిగి ఏళ్లలో నేర్వదగిన విద్య నెలల్లో ఆర్జించారు. 'శాస్త్రి సామాన్యం ఎత్తు, చామనఛాయ, బహు చురుకైన మొహం, పిల్ల జుట్టు, కంచు గంట లాంటి గొంతుక, పండిత శాలువా పైనవేసుకొని, పంచ ధరించేవారు. చేతనున్న బంగారు కడియం కవితా దిగ్విజయాన్ని సూచిస్తుంది' అని 'నా వాఙ్మయ మిత్రులు' గ్రంథకర్త టేకుమళ్ళ కామేశ్వరరావు చెళ్లపిళ్ల వారి మూర్తిని కళ్ళకు కట్టించారు. తిరుపతి శాస్త్రి గారిది కవితాధారణ అయితే, చెళ్లపిళ్లవారిని లౌక్య ప్రజ్ఞకు ప్రసిద్ధులుగా చెబుతారు. తిరుపతి శాస్త్రి గారిది సంస్కృత ప్రకర్ష అని, వేంకట శాస్త్రి గారి కవిత్వంలో తెనుగుదనం జాస్తి అని వారిని బాగా తెలిసినవారు చెబుతారు. వేంకట కవి బందరు హిందూ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేశారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ప్రథమాంధ్ర ఆస్థాన కవి పదవి వీరిని వరించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ బిరుదుతో వీరిని సత్కరించింది.

'కవనార్థంబుదయించితిన్ సుకవితా కావ్యంబె నా వృత్తి' అని చెప్పుకొన్నారు చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి. పద్య పఠనంలో ఆయనది ఒక కొత్త తీరు. ఆయనలా పద్యాలు చదవాలని ఎందరో ప్రయత్నించినా, ఆ కంచు కంఠం అందరికీ రాదు కదా. ప్రతి విషయంలో తనదొక ప్రత్యేకత అన్నట్లు వేంకటశాస్త్రి వ్యవహరించేవారు. ఆయన కామేశ్వరి శతకం, ఆరోగ్య కామేశ్వరి శతకం రచించారు. తన కుమారుడు అనారోగ్యంతో ఉన్నప్పుడు కామేశ్వరీ దేవిని ప్రార్థిస్తూ వీరు రాసిన ఆరోగ్య కామేశ్వరి శతకంలో స్వవిషయాలు, తిరుపతి కవి గురించిన పద్యాలు ఉన్నాయి. అనంతర కాలంలో వెలువడిన ఆరోగ్య శతకాలకు వీరి శతకం మార్గదర్శనమైంది. తాను వ్రణంతో బాధపడుతున్నప్పుడు శారీరక బాధను, మానసిక వేదనను కామేశ్వరి శతకంలో దేవికి విన్నవించుకున్నారు.

వేంకటశాస్త్రి గొప్ప వక్త. అమిత భాషి. యౌవనంలో ఆయన ఉపన్యాస వాణి మేఘవాణి. షష్టిపూర్తి తరవాత వారి కంఠంలో ఝంకారం, మాధుర్యం తగ్గలేదు. ఆయనది శాఖాచంక్రమణం. అనేక విషయాల్లోకి చొచ్చుకుపోయేవారు. పద్యాలను, పిట్ట కథలను, సంఘటనలను, గానాన్ని, హాస్యాన్ని మేళవించి పంచామృతంగా ఉపన్యాసం అందించేవారు. ఏం మాట్లాడినా అది ధ్వని కావ్యం.



**చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి**
**150వ జయంతి వత్సరం**

వేంకట కవికి గణనీయమైన గొప్ప శిష్యగణం ఉంది. ఆయన బందరు పద్రల్లో కవుల్ని సృష్టించారని ఆ రోజుల్లో చెప్పుకొనేవారు. పింగళి, కాటూరి, వేటూరి శివరామశాస్త్రి, వేటూరి ప్రభాకర శాస్త్రి, విశ్వనాథ సత్యనారాయణ వంటి వీరి శిష్యులు విద్వత్ కవులుగా వాసికెక్కారు. పింగళి, కాటూరి కవులు తమ సౌందరనంద కావ్యాన్ని చెళ్లపిళ్ల వారి షష్టిపూర్తి సందర్భంలో సమర్పిస్తూ వారిని 'అద్యతనాంధ్ర కవి ప్రపంచ నిర్మాత'గా సంభావించారు.

శాస్త్రి గ్రాంథిక భాషా కవిత్వంలో పుట్టి పెరిగినా, చివరి దశలో వ్యావహారిక భాషను ఆదరించారు. వచనంలోనూ అమూల్యమైన రచన చేశారు. కృష్ణా పత్రికలో ప్రచురితమైన వారి కథలు, గాథలు మూడు సంపుటాలుగా వెలువడ్డాయి. అవి తెలుగు భాషా సాహిత్యాలకు విజ్ఞాన సర్వస్వాలు. వ్యావహారిక భాషా సౌందర్యానికి తరగని గనులు. వారి 'కాశీయాత్ర' యాత్రా సాహిత్యంలో విశిష్టమైనది. ఆధునిక, సాంఘిక చరిత్రకు విలువైన ఆధార గ్రంథం. ఆనాటి ఉత్తర హిందూస్థానం విశేషాలు, నాటి సామాజిక పరిస్థితులు ఈ గ్రంథంలో చూడవచ్చు. కవిగారి చరమ దశను గురించి మధునా పంతులు ఇలా రాశారు. 'కడకాలమున విజయవాడ గవర్నరుపేట యందలి యద్దెయింట గుక్కిమడత మంచంపై కౌపీనధారియై పరుండియుండెడి యా జరఠమూర్తి నెందఱెందఱో దర్శించి పోవుచుండెడివారు. ఆయన మెట్టిన ప్రదేశమే యొక దివ్యతీర్థము. మనసు వచ్చినచో వచ్చిన మానిసిని బలుకరించును; లేనిచో బలుకరించుటకూడ నుండదు. వచ్చినవాడు వచ్చి కవిగారి చరణములు కనుల కద్దుకొని చక్కబోవును. ఆ యాగం తకునకదే పదివేలు'. చెళ్లపిళ్లవారు 1950లో యశఃకాయులయ్యారు.

– డాక్టర్ దామెర వేంకట సూర్యారావు

## ఈనాడు లేఖలు

### యువతకు స్ఫూర్తి

క్రికెట్ ఆటగాడు ఎం.ఎస్.ధోని గౌరవ సైనికాధికారిగా కశ్మీరులో బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. భారత సైనిక దళాలపట్ల యువతలో ఆసక్తి పెంచే పరిణామమిది. పాశ్చాత్య దేశాల్లో యువజనులు కొంతకాలం విధిగా సైన్యానికి చెందిన వివిధ విభాగాల్లో పనిచేసేలా నిబంధనలు ఉన్నాయి. అలాంటి నిబంధనలు మనదేశంలోనూ ఆచరణలోకి తీసుకురావాలి. దీనివల్ల యువతలో దేశభక్తి పెంపుదలతోపాటు క్రమశిక్షణా అలవడుతుంది. అనేక సంవత్సరాలుగా సైనికులు చేస్తున్న త్యాగాలు, బలిదానాలు ఎలాంటి గుర్తింపునకు నోచుకోకుండా పోయాయి. ప్రసార సాధనాలు, సామాజిక మాధ్యమాల క్రియాశీలత కారణంగా ఇప్పుడిప్పుడే వీరిని సమాజంలో అసలైన హీరోలుగా గౌరవిస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాలలు, కళాశాలల్లో స్కౌట్స్, ఎన్‌సీసీ వంటి అంశాలకు మరింత ప్రాధాన్యం పెంచడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

- టి.జయచంద్రమోహన్, షాపూర్, హైదరాబాద్

### జౌళి పార్కు నత్తనడక

దేశంలోనే అతిపెద్ద జౌళి(టెక్స్‌టైల్) పార్కు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించగానే ఇక్కడి నుంచి వివిధ రాష్ట్రాలకు వలసవెళ్లిన చేనేత కార్మికులు ఎంతో సంతోషించారు. తెలంగాణలో మళ్లీ తమకు ఉపాధి లభిస్తుందని ఆశపడ్డారు. 2017 అక్టోబరులో వరంగల్‌జిల్లా గీసుగొండ, సంగెం మండలాల పరిధిలో పార్కు నిర్మాణం ప్రారంభమైనా పనుల్లో వేగం మందగించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో టెక్స్‌టైల్ పరిశ్రమకు అవసరమైన ముడిసరకుల లభ్యత ఉంది. పార్కు పూర్తయితే పత్తి పండించే రైతులు, నిరుద్యోగులకు మెరుగైన జీవనానికి అవకాశాలు లభిస్తాయి. పరిసర ప్రాంతాలకు మౌలిక రవాణా వసతులు మెరుగుపడతాయి. భూముల విలువ పెరిగి, ప్రజలకు ఆర్థిక భరోసా దక్కుతుంది. సాగునీటి ప్రాజెక్టుల మాదిరిగానే టెక్స్‌టైల్ పార్కుమీదా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపితే ఎంతో మంది పేద చేనేతకారులకు మేలు జరుగుతుంది.

- బి.ప్రవీణ్, వరంగల్

# భగవంతుడి ఉనికి

విషయభోగాల పట్ల అనురక్తి కలిగి ఉండటమే అన్ని దుఃఖాలకూ మూలకారణం. సృష్టిలో ఆ విషయం తెలిసిన ఏకైక జీవి మానవుడే. ప్రాణికోటిలో అతడు మాత్రమే జ్ఞానవంతుడు. అయినప్పటికీ ఆశ, మోహం, స్వార్థం, ఈర్ష్య, అసూయ లాంటి అనేక అవలక్షణాలకు నిలయంగా మారి వెళ్ళవలసిన దారినకాక, వేరే తోవన వెళుతూ జీవితాన్ని దుఃఖమయం చేసుకుంటున్నాడు.

భాగవతం ఈ విషయం గురించి కారణాలు వివరిస్తూ సంపూర్ణమైన విశ్లేషణ ఇచ్చింది. వాటి నుంచి తప్పించుకునే మార్గాలనీ సూచిస్తోంది. సాక్షాత్తు కృష్ణ భగవానుడి నోటంటే వచ్చాయవి. జ్ఞానవంతుడైన మనిషి సామాన్య జంతుప్రాణుల్లాగా అవివేకంతో ప్రవర్తించడానికి కారణం ఏమిటని ఒక సందర్భంలో ఉద్ధవుడు శ్రీకృష్ణుణ్ని అడిగాడు. దానికి కృష్ణుడి బదులిది.

జ్ఞానం రెండు రకాలు- ఆత్మజ్ఞానం, ప్రాకృతిక జ్ఞానం. మొదటిది నిత్యమైంది, శాశ్వతమైంది. శాశ్వతమైన ఆత్మతో అనునిత్యం అనుసంధానంగా ఉండేది ఆత్మజ్ఞానమే. అది బహిరంగంగా కనిపించదు. సమయం వచ్చినప్పుడు తన ఉనికిని చాటుకుంటుంది. దాని సూచనలు అనుసరించి మసలుకుంటే బ్రహ్మజ్ఞానం, ముక్తి పొందడం సులువే. కనీసం ఆ ప్రయత్నాలైనా చేయని మానవులే అధికం. దానికి కారణం ప్రాకృతిక జ్ఞాన ప్రభావం.

ప్రాకృతిక జ్ఞానం జన్మను బట్టి మారుతూ ఉంటుంది. 'ఇదే నిత్యం, ఇదే సత్యం, దీన్ని మించింది సృష్టిలో మరొకటి లేదు' అనే భ్రమ గొలుపుతుంది. దానికి కారణం సంపర్క ఫలితం. అది ఎటువంటిదంటే- నిప్పును ఆర్పే గుణం కలది నీరు. నిప్పుమీద ఉంచితే, ఆర్పేగుణం ఉన్న ఆ నీరే వేడిగా అయిపోతుంది. స్థాయి దాటితే మరిగిపోతుంది. ఇంకా అతీతమైన వేడి తగిలితే ఆవిరై రూపరాహిత్యాన్ని పొందుతుంది. అలాగే ప్రాకృతిక జ్ఞాన ప్రభావానికి లోనైన మానవులు శక్తిమంతులు, సమర్థులు అయినప్పటికీ ఆ నీటిలాగానే అనేక అవస్థలు, దశలు, రూపాంతరాలు చెందుతూ జీవన గమనం సాగిస్తారు. ఫలితంగా అధోగతికి చేరడానికైనా సిద్ధపడతారు. అంతే తప్ప, నిజమైన మానవ జీవన సరళిని పాటించడం లేదు.

రూపం కోల్పోయిన నీరు నాశనం చెందదు. మరోరూపంలో, మరోచోట తన ఉనికిని చాటుతుంది. (వర్షం, మంచు ఇలా...) అలాగే జ్ఞానభ్రష్టుడైన మానవుడు సైతం తన ఉనికిని కోల్పోయి వేరే ఏదైనా స్థితికి చేరుతున్నాడు. అది మంచి స్థితి అయితే పర్వాలేదు. చెడు స్థితి అయితే జన్మ నిరర్థకమే.



అంతర్యామి

ఆత్మజ్ఞానం నిప్పులాంటిదైతే, ప్రాకృతిక జ్ఞానం నీరు లాంటిది. దాని సంపర్కం కలగగానే (ఎంతటి వారికైనా) ఆత్మజ్ఞానం మరుగున పడిపోతుంది. ఫలితంగా 'ఆత్మ మాత్రమే నిత్యమైనది' అనే స్పృహ పోయి, దాని స్థానంలో 'ఈ దేహం, దృశ్యమాన ప్రపంచం మాత్రమే శాశ్వతం' అనే భ్రమకు లోనవుతుంది జీవజాలం. ఫలితంగా అహంకారం పుడుతుంది.

ఈ స్థితి నుంచి బయటకు రావాలంటే ముందుగా కావలసినవి సంకల్ప వికల్పాలు. ఇక్కడ సంకల్పం అంటే ఆ స్థితి నుంచి బయటకు రావాలనే ఆలోచన. వికల్పమంటే- 'చుట్టూ తిరిగినా బయలుదేరిన దగ్గరికే తిరిగి రావడమే సృష్టి' అనే ఆలోచన రావడం. ఇలాంటి పరిస్థితి కలుగుతుందని, అలాంటప్పుడే భగవంతుణ్ని సులభంగా గుర్తించడం సాధ్యమని మూల భాగవతంలో వ్యాసుడు- 'సకల భూతాలందూ భగవద్భావాన్ని చూడగలిగినవాడే భాగవతోత్తముడు' అని ఒక్క మాటలో చెప్పాడు. పోతన తన ఆంధ్రీకరణ సమయంలో- 'ఎవ్వనిచే జనించు, జగమెవ్వని లోపల నుండు...' అనే పద్యంలో అదే చెప్పాడు. ఇలా మూలంలో, అనువాదంలో భగవంతుడి ఉనికిని అరటి పండు ఒలిచి చేతిలో పెట్టినంత సులభంగా అర్థం అయ్యేలా చెప్పారు కవులు.

– అయ్యగారి శ్రీనివాసరావు




కృషితో నాస్తి నిరుద్యోగం

ఉద్యోగం చేయడానికే కాదు.. దాన్ని వెతుక్కోడానికీ కొన్ని నైపుణ్యాలు కావాలి. నెలలు, సంవత్సరాల అన్వేషణ అడ్డదిడ్డంగా సాగకూడదు. అర్థవంతమైన ప్రయత్నాలతో అవకాశాలను అందిపుచ్చుకోవాలి. అవసరమైన స్కిల్స్ నేర్చుకోవాలి. ఎప్పటికప్పుడు సరికొత్త ఉత్సాహంతో సక్సెస్ దిశగా దూసుకెళ్లాలి.

# వెదుకులాటలో మెరవాలంటే..?




శ్రీకాంత్ కొలువుల వేటలో ఎప్పుడూ బిజీగా కనిపిస్తాడు. ఇంటర్వ్యూలకు హాజరవుతుంటాడు. ఏ ఉద్యోగానికైనా ఎంపికయ్యాడో లేదో తెలిసేంత వరకు శ్రద్ధగా వేచి ఉంటాడు. ఇతర ప్రయత్నాలేవీ చేయడు. సెలక్ట్ కాలేదని తెలిసిన తర్వాత మరో ఉద్యోగానికి అప్లై చేస్తాడు. దరఖాస్తుకీ ఇంటర్వ్యూకీ మధ్య కనీసం నెలరోజుల సమయం ఉంటుంది. ఇంటర్వ్యూ అయిపోయినా ఎంపికైనదీ లేనిదీ వెంటనే తెలియదు. దానికి కొంత కాలం గడిచిపోతుంది. పైకి మాత్రం పట్టువదలని విక్రమార్కుడు మళ్లీ మళ్లీ అప్లికేషన్లతో ఉద్యోగాన్వేషణ చేస్తున్నట్లే కనిపిస్తుంది. ఎంతకీ ఏ ఉద్యోగం రాదు. ఎక్కడ పొరపాటు జరుగుతోంది? ఒక్కోసారి ఒక్కో ఉద్యోగానికి దరఖాస్తు చేయడం కంటే ఒక్కసారే మూడునాలుగు అప్లికేషన్లు పెట్టవచ్చుగా.. ఎంతో సమయం ఆదా అవుతుంది. ఈ ఆలోచన చాలామందికి వెంటనే తట్టదు. ఇలా సమయం వృథా కాకుండా, ఈ మధ్యలో నిరుత్సాహం ఆవహించకుండా కొన్ని నైపుణ్యాలను నేర్చుకుంటే ఉద్యోగసాధన సులువవుతుంది.

## అన్వేషణా ఉద్యోగమే

నిరుద్యోగిగా ఉన్నప్పుడు నిర్దేశిత లక్ష్యమంటూ ఉండదు. ప్రతిరోజూ కొన్ని పనులు పూర్తిచేయాలనే నిబంధన లేకపోవడంతో కాస్త బద్ధకంగానే పనులు చేస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగాన్ని వెతకడాన్నే ఉద్యోగంగా పెట్టుకోవాలి. ఇదీ ఒక నైపుణ్యమే. నిర్ణీత సమయానికే నిద్ర లేచి తయారవ్వాలి. ఉద్యోగాన్వేషణకు నిర్దిష్ట సమయాన్ని కేటాయించుకోవాలి. ఫోన్ కాల్స్, ఈ-మెయిల్స్, సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లు చూడటానికి టైమ్ నిర్దేశించుకోవాలి. చేయాల్సిన పనులను ఒక పట్టిక రూపంలో రాసుకోవాలి. దాని ప్రకారం పనులు పూర్తిచేయాలి. మరో విధంగా చెప్పాలంటే చేస్తున్న పనులన్నింటినీ పై అధికారి పర్యవేక్షిస్తున్నట్లుగా భావించాలి. రోజూ తప్పనిసరిగా పూర్తి చేయాల్సిన పనుల మీద దృష్టి కేంద్రీకరించాలి. దొరికిన సమయాన్ని వీడియో గేమ్‌లతోనో, సోషల్ మీడియాతోనో, టీవీలతోనో వృథా చేయకూడదు.

## కొత్త అంశాలు నేర్చుకోవాలి

అంతర్జాలంలో ఎంతసేపు ఉద్యోగాన్వేషణ చేయాలో నిర్ణయించుకోవాలి. పూర్తి సమయం అందులోనే ఉండిపోవడమూ సరికాదు. ఎందుకంటే నైపుణ్యాల మెరుగుకు కొంత టైమ్ ఉంచుకోవాలి. కొత్త కొత్త అంశాలు నేర్చుకోవాలి. ఏదైనా కోర్సులో చేరాలి. జాబ్ ఫేర్‌లు, వర్క్‌షాప్‌లు, కాన్ఫరెన్సులు, సెమినార్లకు హాజరవ్వాలి. అక్కడ ఎక్కువమందిని కలవడం వల్ల నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశముంటుంది. వృత్తిపరమైన సమావేశాలకు హాజరు కావాలి. దాంతో ఎంచుకున్న రంగంలో వస్తున్న మార్పులపై అవగాహన ఏర్పడుతుంది. కొన్ని సంస్థల్లో స్వచ్ఛంద కార్యకర్తగా పనిచేయడం ద్వారా రాయడంలో, మాట్లాడటంలో నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చు. పరిచయాలను పెంచుకోవడం ద్వారా ఉద్యోగావకాశాలు ఎక్కువవుతాయి.




## లక్ష్యసాధన దిశగా..!

ఉద్యోగాన్వేషణలో భాగంగా చేస్తున్న ప్రయత్నాలన్నింటినీ ఒకసారి గుర్తుచేసుకోవాలి. స్వల్ప, దీర్ఘకాలిక లక్ష్యాలను ఒకచోట రాసుకోవాలి. ఆ దిశగా రోజూ ప్రయత్నించాలి. ఒక వారంలో లేదా నెలలో ఎన్ని దరఖాస్తులను పంపాలి, ఎన్ని సెమినార్లు లేదా వర్క్‌షాప్‌లకు హాజరు కావాలి లేదా ఎంత మంది కొత్తవాళ్లను కలవాలనే వాటిని ముందే నిర్దేశించుకోవాలి. అనుకున్న వాటిని ఎంతవరకు అమలు చేస్తున్నారో పరిశీలించుకోవాలి. దీని వల్ల ఏ పని ఎంత వరకు జరుగుతోందనే విషయం తెలుస్తుంది. లక్ష్య సాధనలో ఏ మేరకు ప్రగతి సాధ్యమైందో అర్థమవుతుంది.



## అవకాశాన్ని కల్పించుకోవాలి

అవకాశం వచ్చేంత వరకూ వేచి ఉండకూడదు. అవకాశాన్ని వెతుక్కుంటూ వెళ్లాలి. ఉదాహరణకు పనిచేయాలని కోరుకుంటున్న కంపెనీలు ప్రస్తుతం ఉద్యోగులను భర్తీ చేయకపోయినా, అక్కడి సిబ్బందిని సంప్రదించి సంస్థ పట్ల ఆసక్తిని తెలియజేయాలి. ఉత్సాహాన్ని గమనించి భవిష్యత్తులో ఉద్యోగాల భర్తీ సమయంలో అవకాశం కల్పించవచ్చు. హెచ్‌ఆర్ నిపుణులు అభ్యర్థులలో ఉండే ఇలాంటి లక్షణాలనూ గమనిస్తారు.

## ఇతర మార్గాలు

ఉద్యోగ ప్రయత్నాలతోపాటు పార్ట్‌టైమ్ జాబ్ చేయవచ్చు. దీని వల్ల చిన్నచిన్న ఖర్చులకు కూడా కుటుంబ సభ్యుల మీద ఆధారపడాల్సిన అవసరం ఉండదు. కాంట్రాక్ట్ వర్కర్లుగా, ఫ్రీలాన్సర్లుగా చేయవచ్చు. ఒక్కోసారి పార్ట్‌టైమ్ ఉద్యోగంలో చేరిన తర్వాత అదే ఫుల్‌టైమ్‌గా మారే అవకాశాలూ ఉన్నాయి. అది కుదరకపోయినా అక్కడి పరిచయాలు ఉద్యోగ ప్రయత్నంలో ఉపయోగపడతాయి.

## మరింత శక్తితో ముందుకు

ఎప్పుడూ ఉద్యోగాన్వేషణలోనే కాలం గడపడం కాస్త విసుగనిపించవచ్చు. అప్పుడు కొద్దిగా విరామం తీసుకోవాలి. రాత్రిళ్లు వారాంతాల్లో విశ్రాంతి తీసుకోవాలి. దాని వల్ల మర్నాడు మరింత ఉత్సాహంతో పనిచేయడానికి వీలవుతుంది. పరిసరాలను మార్చడం, కొత్త అనుభవాలు ఉద్యోగాన్వేషణలో కొత్త కోణాలను పరిచయం చేస్తాయి. ఫలితాలు ఆశాజనకంగా లేకపోతే నిరుత్సాహంతో ప్రయత్నాలను విరమించకూడదు. ఎక్కడ, ఎందుకు వైఫల్యం ఎదురైందో సమీక్షించుకోవాలి. బలహీన అంశాలను గ్రహించి లోటుపాట్లు సరిదిద్దుకోవాలి. సహనంతో, పట్టుదలతో వ్యవహరిస్తే నిశ్చయంగా విజయం వరిస్తుంది.

# నోటీస్ బోర్డు

## ప్రభుత్వ ఉద్యోగాలు

### ఎన్‌డీఏ అండ్ ఎన్‌ఏ (2) ఎగ్జామ్

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)... నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ), నావల్ అకాడమీ (ఎన్‌ఏ)లలో ప్రవేశానికి అవివాహిత పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం ఖాళీలు:** 415 1) నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ): 370 2) నావల్ అకాడమీ (10+2 క్యాడెట్ ఎంట్రీ స్కీమ్): 45

**అర్హత:** ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత.

**వయసు:** 2001 జనవరి 2 - 2004 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.

**ఎంపిక:** రాతపరీక్ష, ఎస్ఎస్‌బీ టెస్ట్/ ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

**పరీక్ష తేది:** నవంబరు 17 **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది:** సెప్టెంబరు 3

వెబ్‌సైట్: www.upsc.gov.in

### ఎస్ఎస్‌సీ - 1350 సెలక్షన్ పోస్టులు

వివిధ కేంద్ర సర్వీసుల్లో సెలక్షన్ పోస్టుల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం ఖాళీలు:** 1350 **పోస్టులు:** ఎంటీఎస్, సైంటిఫిక్ అసిస్టెంట్, సీనియర్ ప్రిజర్వేషన్ అసిస్టెంట్, మెకానిక్ తదితరాలు.

**అర్హత:** పోస్టులను అనుసరించి పదోతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇతర ఉన్నత విద్యార్హతలు. **ఎంపిక:** రాతపరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

**పరీక్ష తేదీలు:** అక్టోబరు 14 నుంచి 18 వరకు

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** ఆగస్టు 31

**ఫీజు చెల్లించడానికి చివరితేది:** సెప్టెంబరు 4 **వెబ్‌సైట్:** https://ssc.nic.in/

### ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసీ అనుబంధ సంస్థ ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్... దేశవ్యాప్తంగా వివిధ రీజియన్లలో కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం ఖాళీలు:** 300 **పోస్టులు–ఖాళీలు:** అసిస్టెంట్-125, అసోసియేట్-75, అసిస్టెంట్ మేనేజర్-100. **అర్హత:** గ్రాడ్యుయేషన్, సీఏ-ఇంటర్, ఎంబీఏ/ ఎంఎంఎస్/ పీజీడీబీఏ/ పీజీడీబీఎం/ పీజీపీఎం/ పీజీడీఎం ఉత్తీర్ణత.

**వయసు:** 21-28 సంవత్సరాల మధ్య ఉండాలి. **ఎంపిక:** ఆన్‌లైన్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ఆధారంగా. **పరీక్ష తేది:** అక్టోబరు 9, 10

**ఆన్‌లైన్ దరఖాస్తు:** ఆగస్టు 8 నుంచి 26 వరకు

**వెబ్‌సైట్:** http://lichousing.com/

### కోస్టుగార్డులో నావిక్ పోస్టులు

భారత రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ కోస్ట్ గార్డు... నావిక్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**పోస్టు:** నావిక్ (జనరల్ డ్యూటీ)

**అర్హత:** మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టులతో 10+2 ఉత్తీర్ణత. నిర్దేశించిన శారీరక ప్రమాణాలు తప్పనిసరి. **వయసు:** 18-22 సంవత్సరాల మధ్య ఉండాలి. **ఎంపిక:** రాతపరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తు:** ఆగస్టు 26 నుంచి సెప్టెంబరు 1 వరకు

**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** సెప్టెంబరు 17 నుంచి 23 వరకు.

**వెబ్‌సైట్:** http://joinindiancoastguard.gov.in/

## దరఖాస్తు చేశారా?



- **ఎన్ఎఫ్ఎల్‌లో నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు**
  అర్హత: పదోతరగతి, ఐటీఐ; చివరితేది: ఆగస్టు 8
- **ఆర్మీలో ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ ఎస్ఎస్‌సీ ఆఫీసర్లు**
  అర్హత: ఏదైనా డిగ్రీ, ఎన్‌సీసీ 'సీ' సర్టిఫికెట్; చివరితేది: ఆగస్టు 8
- **విశాఖ స్టీల్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీలు**
  అర్హత: బ్యాచిలర్స్ డిగ్రీ, ఎంబీఏ; చివరితేది: ఆగస్టు 9
- **ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల్లో 1,28,589 పోస్టులు**
  అర్హత: పదోతరగతి, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, తదితరాలు; చివరితేది: ఆగస్టు 10
- **ఎస్‌బీఐలో స్పెషలిస్టు కేడర్ ఆఫీసర్లు**
  అర్హత: గ్రాడ్యుయేషన్, బీఈ/ బీటెక్, ఎంబీఏ, సీఏ/ సీఎఫ్ఏ/ పీజీడీఎం, అనుభవం; ఆగస్టు 12
- **ఎస్ఎస్‌బీలో 150 కానిస్టేబుల్ పోస్టులు**
  అర్హత: పదోతరగతి ఉత్తీర్ణత; చివరితేది: ఆగస్టు 14
- **మెయిల్ మోటారు సర్వీసులో డ్రైవర్లు**
  అర్హత: పదోతరగతి, డ్రైవింగ్ లైసెన్స్, అనుభవం; చివరితేది: ఆగస్టు 14

# Turn over a lot of Money.. అంటే?

Turn over అనే వ్యక్తీకరణ విన్నారా? దీని అర్థాన్నీ, ప్రయోగాన్నీ ఉదాహరణల సాయంతో తెలుసుకోండి. అంతే కాదు; మీ స్నేహితులతో జరిపే సంభాషణల్లో ఇలాంటివాటిని సందర్భోచితంగా ఉపయోగించండి!

**Vinai:** I saw Madhavarao yesterday. He was quite all right and healthy. He knew someone and paid him an amount.
(నిన్న నేను మాధవరావును చూశాను. అతడు ఆరోగ్యంగా బాగున్నాడు. ఎవరో తెలిసిన వాళ్లకు కొంత డబ్బు చెల్లించాడు.)

**Jayanth:** Yea, I know. He is alright and he is quite hale and hearty. He knows someone in the court and paid him a lot of money, so that he may not be called to the court.
(అవును, నాకు తెలుసు. అతడు కులాసాగా ఉన్నాడు. కోర్టులో తెలిసిన వాళ్లకు పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించాడు. కోర్టుకు హాజరు కాకపోవచ్చు.)


ఎం. సురేశన్

**Vinai:** Madhavarao knows everybody in the court. He bribed the court official and paid him a lot of money so that he may not be called to court.
(మాధవరావుకు కోర్టులో ఉన్నవాళ్లంతా తెలుసు. అతడు కోర్టు అధికారికి పెద్ద మొత్తంలో లంచం ఇచ్చాడు, దాంతో కోర్టుకు వెళ్లకుండా చేసుకున్నాడు.)

**Jayanth:** So.. he paid a back hander to the official and escaped punishment. (అంటే అధికారికి ముడుపులిచ్చి శిక్షను తప్పించుకున్నాడన్నమాట..)

**Vinai:** He is good at giving bribes. He can never understand why he should pay such an amount. He is always like that. He always turns over a lot of money for his business in a particular period and avoids all kinds of talking.
(అతడు లంచాలివ్వడంలో సిద్ధహస్తుడు. అంత మొత్తాన్ని ఎందుకు ఇవ్వాలో ఎప్పుడూ అర్థం చేసుకోడు. అతనెప్పుడూ అంతే. ఒక సమయంలో తన వ్యాపారానికి కావాల్సినంత డబ్బు సమకూర్చుకుంటాడు, తర్వాత అన్ని రకాల మాటలు మానేస్తాడు.)

**Jayanth:** He turns over a lot of money for his business and is always finds his money on hand.
(అతడు తన వ్యాపారానికి కావలసినంత డబ్బు సమకూర్చుకుంటాడు, చేతిలో ఎప్పుడూ డబ్బు ఉండేలా చూసుకుంటాడు.)

MODERN ENGLISH USAGE



**Notes:**
hale and hearty = well (కులాసాగా ఉండటం).
bribe = give an amount of money illegally (లంచమివ్వటం)

## Look at the following words from the conversation

1) **Turned over** = An amount of money taken by a businessman in a particular period. (కొంత డబ్బును వ్యాపార అవసరాలకు తీసుకోవటం)

**Vikram:** Vijai always knows how to bribe officials.
(అధికార్లకు ఎలా లంచాలివ్వాలో విజయ్‌కి తెలుసు.)

**Sankar:** He is good at that kind of business. He always turns over a lot of money and finds that he can do business without let or hindrance.
(అలాంటి వ్యవహారాల్లో అతడు సిద్ధహస్తుడు. అతనెప్పుడూ వ్యాపార అవసరాలకు డబ్బు తీసుకుంటాడు, దాన్ని తిరిగి ఇవ్వకుండా, అడ్డంకులు లేకుండా వ్యాపారం చేసుకుంటాడు.)

2) **Backhander** = Illegal payment.
(అక్రమంగా డబ్బు ఇవ్వటం)

a) **Jayasankar:** Sekhar knows how to bribe officials. He paid a lot of money to court officials so that he may escape being punished.
(అధికారులకు ఎలా లంచమివ్వాలో శేఖర్‌కి తెలుసు. అతడు కోర్టు అధికారులకు చాలా డబ్బిచ్చాడు, కాబట్టి శిక్షపడకుండా అతడు తప్పించుకోవచ్చు.)

**Vinod:** He is that sort of guy. He always pays back hander to officials and escapes punishment.
(అతడు అలాంటి వాడే. ఎప్పుడూ అధికారులకు లంచాలిచ్చి శిక్ష పడకుండా తప్పించుకుంటాడు.)

# ఈనాడు బిజినెస్

సెన్సెక్స్ ▼ 286 **36690** | నిఫ్టీ ▼ 93 **10855**

డోజోన్స్ ▼ 104 **25925** | నాస్‌డాక్ ▲ 07 **7880**

అమెరికా కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు).

రూపాయి ▼ 70.89 08పైసలు (ఒక అమెరికా డాలరుకు) | ముడిచమురు 56.47 ▼ (బ్రెంట్ ధర డాలర్లలో)

| ఘనం (+) నిఫ్టీ | 7న | మార్పు% | గ్రహణం (-) నిఫ్టీ | 7న | మార్పు% |
|---|---|---|---|---|---|
| ZEE ENTERTAINMENT | 327.90 | 4.94 | INDIABULLS HSG | 445.40 | -13.35 |
| CIPLA | 518.30 | 3.63 | M & M | 518.30 | -5.67 |
| HUL | 1777.25 | 1.90 | TATA STEEL | 381.90 | -4.91 |
| YES BANK | 86.85 | 1.76 | TATA MOTORS | 117.40 | -4.16 |
| HERO MOTOCORP | 2505.25 | 1.49 | BPCL | 331.10 | -4.11 |

## ఏప్రిల్-జూన్ త్రైమాసిక ఫలితాలు

(రూ.కోట్లలో)

| కంపెనీ | నికర లాభం/(నష్టం) | | మొత్తం ఆదాయం | |
|---|---|---|---|---|
| | 2019-20 | 2018-19 | 2019-20 | 2018-19 |
| లుపిన్ | 303.05 | 202.76 | 4,355.83 | 3,774.57 |
| సిప్లా | 447.15 | 445.61 | 3,989.02 | 3,938.99 |
| ఇండియా సిమెంట్స్ | 64.27 | 2.65 | 1,503.61 | 1,393.76 |
| అదానీ పోర్ట్స్ | 1,028.69 | 697.40 | 3,216.92 | 2,703.86 |
| బజాజ్ ఎలక్ట్రికల్స్ | 13.70 | 40.14 | 1300.69 | 1139.93 |
| సుందరం ఫైనాన్స్ | 157.52 | 140.72 | 946.12 | 854.49 |
| బిర్లాసాఫ్ట్ | 41.8 | 66.1 | 777.2 | 788.3 |
| వోల్టాస్ | 166.32 | 187.06 | 2,697.27 | 2,176.30 |
| వెల్‌స్పన్ కార్ప్ | 126.13 | 49.66 | 2,088.87 | 1,687.95 |
| సీమెన్స్ | 250.1 | 206.1 | 3,128.1 | 2,986.4 |
| పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ | (30) | (398) | 2237.91 | 2,336.04 |
| పీటీసీ ఇండియా | 93.26 | 127.32 | 5,414.99 | 3,822.75 |
| అల్‌కార్గో లాజిస్టిక్స్ | 64 | 54 | 1,815 | 1,626 |
| కేఈసీ ఇంటర్నేషనల్ | 89 | 87 | 2,412 | 2,104 |
| శ్రేయి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ | 42.67 | 139.55 | 1,582.58 | 1,548.93 |



**కోడిగుడ్లు** — 7న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 328 | గోదావరి | 334 |
| చిల్లరగా(ఒక గుడ్డు) | 3.90 | వరంగల్ | 331 |
| బెంగళూరు | 360 | విశాఖపట్నం | 352 |
| | | చెన్నై | 375 |
| 8వ తేదీకి | | చిత్తూరు | 368 |
| విజయవాడ | 339 | నమక్కల్ | 370 |

# అరబిందో ఫార్మా లాభం రూ.636 కోట్లు

**ఈనాడు, హైదరాబాద్:** అగ్రశ్రేణి ఔషధ సంస్థ అరబిందో ఫార్మా కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రూ.635.80 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. త్రైమాసిక ఈపీఎస్ రూ.10.85 ఉంది. యూఎస్, ఐరోపా ఆదాయాలు పెరగటం దీనికి దోహదపడింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో నికరలాభం రూ.455.70 కోట్లు మాత్రమే. దీంతో పోల్చితే ప్రస్తుత మొదటి త్రైమాసికంలో నికరలాభం 39.52 శాతం పెరిగినట్లు అవుతోంది. ఈ మొదటి త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.5444.60 కోట్లు నమోదైంది. అంతకుముందు ఇదేకాలంలో ఆదాయం రూ.4,250.27 కోట్లు ఉంది. దీంతో పోల్చితే ఆదాయం 28.1 శాతం పెరిగిందని స్పష్టమవుతోంది.

### యూఎస్‌లో 42.3 శాతం వృద్ధి

- ప్రస్తుత త్రైమాసికంలో ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు నమోదు కావటం యూఎస్ మార్కెట్ వీలుకల్పించింది. యూఎస్‌లో ఫార్ములేషన్ల అమ్మకాలు 42.3 శాతం పెరిగి రూ.2688.4 కోట్లకు చేరుకున్నాయి. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో యూఎస్‌లో ఫార్ములేషన్ల అమ్మకాలు రూ.1,889.6 కోట్లు మాత్రమే.
- ఐరోపాలో ఫార్ములేషన్ల అమ్మకాలు 16.1 శాతం పెరిగి రూ.1,391 కోట్లకు చేరాయి.
- ఏఆర్‌వీ (యాంటీ రెట్రో వైరల్) ఫార్ములేషన్ ఔషధ అమ్మకాలు స్వల్పంగా తగ్గి రూ.732.2 కోట్లకు పరిమితం అయ్యాయి.
- ఈ మొదటి త్రైమాసికంలో పరిశోధన- అభివృద్ధి కార్యకలాపాల వ్యయం రూ.243 కోట్లు ఉంది. యూఎస్‌ఎఫ్‌డీఏ నుంచి ఈ త్రైమాసికంలో 9 ఔషధాలకు మార్కెటింగ్ అనుమతులు (ఏఎన్‌డీఏ) వచ్చినట్లు వెల్లడించింది.




తొలి బయోసిమిలర్ ఔషధం రాబోతోంది...

ఈ మొదటి త్రైమాసికంలో ఆకర్షణీయమైన ఆదాయాలు, లాభాలు నమోదు చేయటం ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరాన్ని ఘనంగా ప్రారంభించినట్లు అయిందని అరబిందో ఫార్మా ఎండీ ఎన్.గోవిందరాజన్ తెలిపారు. నాణ్యత, తయారీ నిబంధనల విషయంలో ఉన్నత ప్రమాణాలు పాటించటానికి పెద్దపీట వేసినట్లు వివరించారు. విభిన్నమైన ఔషధాల తయారీలో మంచి ప్రగతి సాధిస్తున్నామని, తమ తొలి బయోసిమిలర్ ఔషధంపై త్వరలో క్లినికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. 'యూగియా' లో తమ ప్లాంట్‌ను ప్రారంభించినట్లు కేన్సర్ ఔషధాలు, హార్మోన్లు తయారు చేస్తున్నట్లు, కొన్ని ఔషధాలు యూఎస్ మార్కెట్లో విడుదల చేసినట్లు చెప్పారు.

# హెచ్‌సీఎల్ టెక్ ఫర్వాలేదు



**దిల్లీ:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్ ఏకీకృత ప్రాతిపదికన రూ.2,230 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆర్జించిన రూ.2,431 కోట్ల నికర లాభంతో పోలిస్తే ఇది 8.2 శాతం తక్కువ. మొత్తం కార్యకలాపాల ఆదాయం రూ.13,878 కోట్ల నుంచి 18.3 శాతం వృద్ధితో రూ.16,427 కోట్లకు పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధిపై ఆశావహంగా ఉన్నామని, అప్రమత్తత సైతం పాటిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. స్థిర కరెన్సీ రూపేణా.. 2019-20లో ఆదాయం 14-16 శాతం మేర వృద్ధి చెందొచ్చని కంపెనీ ఆశిస్తోంది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరాన్ని బలంగా ప్రారంభించాం. స్థిర కరెన్సీ ప్రాతిపదికన 17 శాతం వృద్ధి సాధించాం. ఇదే జోరు కొనసాగిస్తూ.. ఐటీ పరిశ్రమలోనే మెరుగైన వృద్ధి నమోదు చేయాలని భావిస్తున్నాం. భవిష్యత్ వృద్ధి కోసం పెట్టిన పెట్టుబడుల వల్ల.. జూన్ త్రైమాసికంలో మార్జిన్లు స్తబ్ధుగా ఉన్నాయి. ప్రస్తుతం మేం అనుసరిస్తున్న వ్యూహంతో మంచి మార్జిన్లు సాధిస్తామన్న ధీమా ఉంది' అని హెచ్‌సీఎల్ టెక్ అధ్యక్షుడు, సీఈఓ సి.విజయ కుమార్ పేర్కొన్నారు.

- డాలర్ల ప్రాతిపదికన చూస్తే.. నికర లాభం 10.1 శాతం తగ్గి 319.7 మిలియన్ డాలర్లకు పడిపోయింది. ఆదాయం మాత్రం 15 శాతం పెరిగి 2.36 బిలియన్ డాలర్లకు చేరింది.
- ఐటీ దిగ్గజాలు విప్రో, టీసీఎస్, ఇన్ఫోసిస్‌లతో పోలిస్తే హెచ్‌సీఎల్ మంచి ఆదాయ వృద్ధి సాధించింది. విప్రో ఆదాయం 8.9 శాతం (రూ.15006 కోట్లకు), టీసీఎస్ 11.4 శాతం (రూ.38,172 కోట్లకు), ఇన్ఫోసిస్ 14 శాతం (రూ.21,803 కోట్లకు) చొప్పున వృద్ధి చెందాయి.
- రూ.2 ముఖవిలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.2 డివిడెండు (100 శాతం)ను కంపెనీ బోర్డు ప్రకటించింది.
- ఏప్రిల్- జూన్‌లో కంపెనీలోకి స్థూలంగా 16,322 మంది ఉద్యోగులు రాగా.. నికరంగా 5,935 మంది ప్రవేశించినట్లయింది. దీంతో మొత్తం సిబ్బంది సంఖ్య 1,43,900కు చేరింది. గత 12 నెలల ఆధారంగా చూస్తే, ఐటీ సేవల వ్యాపారంలో వలసల రేటు 17.3 శాతంగా నమోదైంది.
- కంపెనీ మోహన్ చెల్లప్పను స్వతంత్ర డైరెక్టర్‌గా అయిదేళ్ల పాటు నియమించుకుంది. దీంతో డైరెక్టర్ల సంఖ్య 11కు చేరింది.

**బుధవారం ట్రేడింగ్ ముగిసిన అనంతరం ఫలితాలు వెలువడ్డాయి. బీఎస్ఈలో షేరు 0.20% నష్టంతో రూ.1022.30 వద్ద ముగిసింది.**

## 64% తగ్గిన టాటా స్టీల్ లాభం

**దిల్లీ:** ఏప్రిల్- జూన్ త్రైమాసికానికి టాటా స్టీల్ ఏకీకృత ప్రాతిపదికన రూ.701.97 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ఏడాదిక్రితం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,933.80 కోట్లతో పోలిస్తే లాభం 64 శాతం తగ్గింది. అయితే ఏకీకృత ఆదాయం రూ.35,846.92 కోట్ల నుంచి పెరిగి రూ.36,198.21 కోట్లకు చేరింది. ఉక్కు రంగానికి ఎదురవుతున్న పలురకాల సవాళ్లు లాభాదాయకత, అమ్మకాలపై ప్రభావం చూపాయని టాటా స్టీల్ సీఈఓ, ఎండీ టి.వి.నరేంద్రన్ తెలిపారు. అయితే తమకున్న బలమైన మూలాలు కారణంగా ఈ ప్రతికూలతలన్నింటినీ (వాహన రంగంలో మందగమనం సహా) తట్టుకోగలిగామని అన్నారు. నిర్వహణ వ్యయాల నియంత్రణ ద్వారా మార్జిన్లపై ప్రభావం పడకుండా అడ్డుకోగలిగామని తెలిపారు. ప్రభుత్వం మౌలిక వ్యయాలు కేటాయింపులు పెంచడం, ద్రవ్య లభ్యత పరిస్థితి మెరుగయ్యేందుకు చర్యలు చేపట్టడం లాంటి వాటి వల్ల రెండో అర్ధభాగంలో ఉక్కుకు గిరాకీ పుంజుకునేందుకు తోడ్పడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. టాటా స్టీల్ యూరప్ నిర్వహణ వ్యయాల నియంత్రణకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. టాటా స్పాంజ్ రైట్ ఇష్యూను విజయవంతంగా పూర్తి చేసినట్లు టాటా స్టీల్ సీఎఫ్ఓ కౌశిక్ చటర్జీ అన్నారు. తదనంతరం ఈ కంపెనీలో టాటా స్టీల్ వాటా 75.9 శాతానికి చేరిందని చెప్పారు.

బీఎస్ఈలో షేరు 4.75% నష్టంతో రూ.381.80 వద్ద ముగిసింది.

## హెచ్‌పీసీఎల్ లాభంలో 53% క్షీణత

**దిల్లీ:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో హిందుస్థాన్ పెట్రోలియమ్ కార్పొరేషన్ (హెచ్‌పీసీఎల్) రూ.811 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,719 కోట్లతో పోలిస్తే లాభం 53 శాతం క్షీణించింది. రిఫైనరీ మార్జిన్లు తగ్గడం, చమురు ధరలు తగ్గడంతో ఇప్పటికే అధిక ధరకు కొనుగోలు చేసిన నిల్వలపై నష్టం రావడం ఇందుకు కారణమైందని హెచ్‌పీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముకేశ్ కె సురానా తెలిపారు. సమీక్ష త్రైమాసికంలో ఒక్కో బ్యారెల్ ముడి చమురును ఇంధనంగా మార్చడం ద్వారా (స్థూల రిఫైనింగ్ మార్జిన్) హెచ్‌పీసీఎల్ 0.75 డాలర్లను ఆర్జించింది. ఏడాదిక్రితం ఇదే సమయంలో ఇది 7.15 డాలర్లుగా ఉండటం గమనార్హం. మరోవైపు విక్రయాలు మాత్రం రూ.72,923 కోట్ల నుంచి స్వల్పంగా పెరిగి రూ.74,530 కోట్లకు చేరాయి. ఇంధన విక్రయాలు 1.7 శాతం వృద్ధితో 9.82 మిలియన్ టన్నులుగా నమోదుకాగా.. పెట్రోలు, డీజిల్ అమ్మకాల్లో వరుసగా 8.4%, 1.7% చొప్పున వృద్ధి ఉంది. సమీక్ష త్రైమాసికంలో హెచ్‌పీసీఎల్ నిల్వలపై రూ.535 కోట్ల నష్టాన్ని చవిచూడగా.. ఏడాదిక్రితం ఇదే సమయంలో నిల్వలపై రూ.2,332 కోట్ల లాభాన్ని కంపెనీ నమోదుచేసింది.

బీఎస్ఈలో షేరు 3.61% నష్టంతో రూ.244.60 వద్ద ముగిసింది.

## నిరుత్సాహపరచిన మహీంద్రా

**ముంబయి:** వాహన దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా ( ఎం అండ్ ఎం) నిరుత్సాహకరమైన త్రైమాసిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో సంస్థ రూ.894.11 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆర్జించిన రూ.1,884.66 కోట్ల నికర లాభంతో పోలిస్తే ఇది 52.66 శాతం తక్కువ. వాహన విక్రయాలు తగ్గడం లాభంపై ప్రభావం చూపిందని కంపెనీ తెలిపింది. ఇక మొత్తం ఆదాయం రూ.26,260.64 కోట్ల నుంచి రూ.26,289.48 కోట్లకు చేరింది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో ఎం అండ్ ఎం మొత్తం విక్రయాలు 1,30,484 వాహనాల నుంచి 5 శాతం తగ్గి రూ.1,23,690కు చేరాయి. ఆర్థిక వ్యవస్థ మందగమనం ప్రభావం వాహన గిరాకీపై పడిందని, రుణలభ్యత కఠినతరం కావడం, రుతుపవనాలు ఆలస్యం కావడం వినియోగదారు సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని మహీంద్రా అండ్ మహీంద్రా తెలిపింది.

బీఎస్ఈలో షేరు 5.62% నష్టంతో రూ.518.45 వద్ద ముగిసింది.

## హైదరాబాద్‌లో కటేరా ప్రీ ఫ్యాబ్రికేటెడ్ ప్లాంటు

### రూ.700 కోట్ల పెట్టుబడి

**ఈనాడు, హైదరాబాద్:** ప్రీ ఫ్యాబ్రికేటెడ్ భవనాలను నిర్మించే కటేరా హైదరాబాద్‌లో అధునాతన తయారీ కేంద్రాన్ని నిర్మించనుంది. బుధవారం దీనికి సంబంధించిన నిర్మాణ పనులను ప్రారంభించనుంది. అమెరికాకు చెందిన ఈ సంస్థ హైదరాబాద్ సమీపంలోని షాబాద్ దగ్గర 50 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ ప్లాంటు కోసం కటేరా దాదాపు రూ.700 కోట్లను ఖర్చు చేయనుంది. నిర్మాణానంతరమూ మరికొంత పెట్టుబడి పెట్టనుంది. ఈ ఏడాది నవంబరు కల్లా ఇక్కడి నుంచి పాక్షికంగా ఉత్పత్తి ప్రారంభించే అవకాశం ఉంది. వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో ఇక్కడి నుంచి ఉత్పత్తి జరిగే అవకాశం ఉందని కటేరా ఆసియా, మిడిల్ ఈస్ట్ ప్రెసిడెంట్ ఆశ్ భరద్వాజ్ తెలిపారు. ఇక్కడి నుంచి ఏడాదికి 80లక్షల చదరపు అడుగుల ప్రీ ఫ్యాబ్రికేటెడ్ నిర్మాణాన్ని ఉత్పత్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తమిళనాడులోని క్రిష్ణగిరిలో దాదాపు 40 ఎకరాల విస్తీర్ణంలో ప్లాంటును ఏర్పాటు చేశామని దీనికోసం 70 మిలియన్ డాలర్ల వరకూ ఖర్చు చేసినట్లు వెల్లడించారు. దీంతోపాటు లఖ్‌నవూలో చిన్న తరహా ప్లాంటులో కూడా ఉత్పత్తి కొనసాగుతోందన్నారు. ఈ ప్లాంటు ద్వారా ప్రత్యక్షంగా 1,000 మందికి, పరోక్షంగా 7,000 మందికి పైగా ఉపాధి లభించనుందని వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న ప్లాంట్లతో దక్షిణ భారత దేశంలో విస్తరించేందుకు వీలవుతుందని, భవిష్యత్తులో ముంబయి-పుణే ప్రాంతంలో మరో ప్లాంటును ఏర్పాటు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. కటేరా డిజైన్, బిజినెస్ డెవలప్‌మెంట్ విభాగాధిపతి నజీబ్ ఖాన్ మాట్లాడుతూ.. డిజైనింగ్, నిర్మాణ పరంగా ప్రీ ఫ్యాబ్రికేటెడ్ వల్ల ఎంతో సమయం కలిసొస్తుందని, నిర్మాణాలూ పటిష్ఠంగా ఉంటాయని వెల్లడించారు.

## కోసిన్ కన్సార్షియం చేతికి మిక్ ఎలక్ట్రానిక్స్

### రుణ పరిష్కార ప్రణాళికకు ఎన్‌సీఎల్‌టీ ఆమోదం

**ఈనాడు, హైదరాబాద్:** రుణభారంతో ఖాయిలా పడిన మిక్ ఎలక్ట్రానిక్స్ కొత్త యాజమాన్యం సారథ్యంలో మళ్లీ ప్రారంభమయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి. ఈ కంపెనీ బాధ్యతలను చేపట్టేందుకు కోసిన్ లిమిటెడ్ కన్సార్టియమ్ ముందుకు వచ్చింది. ఈ మేరకు ఈ కన్సార్టియమ్ దాఖలు చేసిన రుణ పరిష్కార ప్రణాళికకు ఎన్‌సీఎల్‌టీ (నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్) హైదరాబాద్ బెంచ్ ఆమోదముద్ర వేసింది. మిక్ ఎలక్ట్రానిక్స్‌కు ఎస్‌బీఐ, యూకో బ్యాంకు, ఆంధ్రా బ్యాంకు, యాక్సిస్ బ్యాంకులతో పాటు శ్రేణి ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్, కొన్ని ఇతర సంస్థలు రుణాలు ఇచ్చాయి. ఈ రుణాలను తీర్చలేని పరిస్థితి ఏర్పడటంతో రుణ పరిష్కార ప్రణాళిక కోసం శ్రేయి ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ లిమిటెడ్ ఎన్‌సీఎల్‌టీ-హైదరాబాద్ బెంచ్‌ను ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను గత ఏడాది మార్చి 13న విచారణకు స్వీకరించారు. గత ఏడాది జులై 20న ఎన్‌సీఎల్‌టీకి రిజల్యూషన్ ప్రొఫెషనల్ సమర్పించిన నివేదిక ప్రకారం ఎంఐసీ ఎలక్ట్రానిక్స్‌కు రూ.271 కోట్ల రుణభారం ఉంది. ఆ తర్వాత రుణదాతల కమిటీ (సీఓసీ) తన ముందుకు వచ్చిన మూడు సంస్థల పరిష్కార ప్రణాళికను పరిశీలించింది. 'సెక్యూర్డ్ ఫైనాన్షియల్ క్రెడిటార్స్' కు రూ.46.51 కోట్ల మొత్తాన్ని ఆరు నెలల వ్యవధిలో చెల్లించేందుకు కోసిన్ కన్సార్టియమ్ అంగీకరించింది. ఇతర రుణ దాతలకు కూడా ఎంతెంత మొత్తాన్ని ఎప్పటిలోగా చెల్లించేదీ కూడా ఆ ప్రణాళికలో ఈ సంస్థ స్పష్టం చేసింది. అంతేగాక మిక్ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌ను తిరిగి ఉత్పత్తి దశలో పెట్టేందుకు రూ.3 కోట్లు వెచ్చించటానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. పరిష్కార ప్రణాళిక ప్రకారం ప్రస్తుత మిక్ ఎలక్ట్రానిక్స్ జారీ మూలధనాన్ని నాలుగో వంతుకు తగ్గించాల్సి వస్తుంది. ఈ పరిష్కార ప్రణాళికను అనుమతిస్తూ తాజాగా ఎన్‌సీఎల్‌టీ ఉత్తర్వులు జారీ చేసింది.

# అమ్మకాలు 20 శాతం తగ్గొచ్చు

- బంగారం ధర పెరుగుదలే కారణం
- టైటన్ కంపెనీ ఎండీ భాస్కర భట్

**హైదరాబాద్/సోమాజిగూడ, న్యూస్‌టుడే:** బంగారం ధర బాగా పెరిగి అమ్మకాలపై ఒత్తిడి పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరంలో వృద్ధి 20 శాతం కంటే తక్కువగానే ఉంటుందని భావిస్తున్నట్లు టైటన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర భట్ పేర్కొన్నారు. హైదరాబాద్ పంజాగుట్టలో దాదాపు పదిహేనేళ్లుగా తక్కువ విస్తీర్ణంలో కొనసాగిన తనిష్క్ షోరూమ్‌ను




షోరూంను ప్రారంభిస్తున్న భాస్కర భట్

తాజాగా గ్రీన్‌ల్యాండ్స్‌లో 16వేల చదరపు గజాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన నూతన విక్రయ కేంద్రానికి మార్చారు. దీని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర భట్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గల 300 తనిష్క్ షోరూమ్‌ల ద్వారా ఆభరణాల అమ్మకాలపై ఈ ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.20,000 కోట్ల టర్నోవర్ సాధించగలమని తెలిపారు. గత ఏడాది రూ.16,000 కోట్ల వ్యాపారం జరిగిందన్నారు. తెలంగాణలో 13 స్టోర్లు ఉండగా హైదరాబాద్ నగరంలోనే పది ఉన్నాయని వివరించారు. రానున్న మార్చి నాటికి దేశంలో కొత్తగా మరో 54 స్టోర్లు ప్రారంభించే యోచన ఉందని, తెలంగాణ రాష్ట్రంలో మూడు స్టోర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అందులో ఒకటి నిజామాబాద్‌లో ఉంటుందని ఆయన వెల్లడించారు. గ్రీన్‌ల్యాండ్స్‌లో కొత్తగా ప్రారంభించిన షోరూమ్‌లో ఎనిమిది వేల కంటే అధిక డిజైన్లలో బంగారు, వజ్రాభరణాలు అందుబాటులో ఉన్నాయి. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 11వ తేదీ వరకు పది గ్రాముల బంగారు ఆభరణం కొంటే ఓ బంగారు నాణెం ఉచితంగా ఇస్తున్నామని, వజ్రాభరణాలపై 20 శాతం రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించారు.

## ఏఓ స్మిత్ నుంచి రెండు కొత్త ఉత్పత్తులు

**ఈనాడు, హైదరాబాద్:** నీటిని వేడి చేయడం, నీటి శుద్ధి పరికరాలను తయారు చేసే చేసే ఏఓ స్మిత్ రెండు కొత్త ఉత్పత్తులను విపణిలోకి విడుదల చేసింది. ఇందులో ఒకటి నీటిని వేడి చేసేందుకు వాడే హీట్‌బాట్‌కాగా, మరోటి నీటిని శుద్ధి చేసేందుకు వినియోగించే ఎక్స్7 ప్లస్. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఏఓ స్మిత్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ పరాగ్ కులకర్ణి మాట్లాడుతూ.. నీటిని వేడిచేయడం, శుద్ధి చేసే ఉపకరణాలలో ఆధునిక సాంకేతికతను తీసుకొచ్చినట్లు వెల్లడించారు. నీటి శుద్ధి పరికరాల మార్కెట్ ఏటా 12-13 శాతం వరకూ వృద్ధి చెందుతోందని ఇందులో తాము 3-4 రెట్ల వృద్ధిని సాధిస్తున్నామని పేర్కొన్నారు. వాటర్ హీటర్ల మార్కెట్లో 14శాతం వృద్ధి నమోదవుతోందనీ, ఇందులో తాము రెండున్నర రెట్ల వరకూ వృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. విజయవాడ, విశాఖపట్నంలో కూడా తమ ఉత్పత్తులకు మంచి గిరాకీ లభిస్తోందని పేర్కొన్నారు. దేశంలో 50 నగరాల్లో తమ ఉత్పత్తులు లభిస్తున్నాయని, మరింత విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా విడుదల చేసిన నీటిశుద్ధి పరికరం 3000 టీడీఎస్ వరకూ ఉన్న నీటినీ శుద్ధి చేస్తుందని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో 'నోబ్రోకర్'

**ఈనాడు, హైదరాబాద్:** స్థిరాస్తి వ్యాపారంలో విక్రయదారులను, కొనుగోలుదారులను ఒక చోటకు చేర్చి, లావాదేవీలు నిర్వహించేందుకు వీలు కల్పించే నోబ్రోకర్.కామ్ హైదరాబాద్‌లో తన సేవలను ప్రారంభించింది. మధ్యవర్తిత్వం ద్వారా క్రయవిక్రయాలు, అద్దె లావాదేవీలు పూర్తయ్యేందుకు సహాయపడతామని, అందుకుగాను ఎలాంటి బ్రోకరేజీ ఫీజునూ వసూలు చేయడం లేదని సంస్థ వ్యవస్థాపకులు అఖిల్ గుప్తా, సౌరభ్ గర్గ్ తెలిపారు. హైదరాబాద్ స్థిరాస్తి రంగం గణనీయమైన వృద్ధి సాధిస్తోందని ఈ నేపథ్యంలో తాము ఇక్కడ విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. యజమానులు పూర్తిగా ఉచితంగా నమోదు కావచ్చని, కొనుగోలుదారులు, అద్దెకు తీసుకోవాలనుకునేవారు 9 ఇళ్ల వరకూ ఎలాంటి రుసుము లేకుండానే పరిశీలించవచ్చనీ, ఆ తర్వాత రూ.1,000 వసూలు చేస్తున్నట్లు వివరించారు. హైదరాబాద్‌లో ప్రయోగాత్మకంగా నెల కింద ప్రారంభించామనీ ఇప్పటికే 15,000 మంది యజమానులు, 33,000 మంది వినియోగదారులు నమోదు చేసుకున్నారని తెలిపారు. గత ఐదేళ్లకాలంలో మూడు దశల్లో రూ.500 కోట్ల పెట్టుబడులను సమీకరించామని పేర్కొన్నారు. ఇప్పటివరకూ 1,80,000 లావాదేవీలు పూర్తి చేశామన్నారు. రెండు మూడేళ్లలో దేశంలోని 20 ప్రధాన నగరాల్లో సేవలను ప్రారంభించే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు.

## నానక్‌రామ్‌గూడలో మహతా సెజ్

**ఈనాడు, విశాఖపట్నం:** తెలంగాణా రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా నానక్‌రామ్‌గూడలో మహతా ఇన్ఫర్మేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1147.44 కోట్లతో సెజ్ ఏర్పాటు చేయబోతోందని విశాఖ సెజ్ జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ ఎ.ఆర్.ఎం.రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం దిల్లీలో నిర్వహించిన అనుమతుల బోర్డు సమావేశంలో అధికారులు మహతా సంస్థ సెజ్ ప్రతిపాదనను ఆమోదించారన్నారు. 2.90 హెక్టార్ల విస్తీర్ణంలో ఇది ఏర్పాటవుతుందన్నారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి సెజ్ ఏర్పాటుకు అనుకూలంగా ఉండడంతో అనుమతులివ్వాలని సిఫార్సు చేసినట్లు వెల్లడించారు. రెండేళ్లలో అక్కడ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, మొదటి ఐదేళ్లలోనే రూ. 2088.42 కోట్ల విలువైన ఎగుమతులు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ సెజ్‌లో వచ్చే ఐదేళ్లలో మొత్తం 11,620 మందికి ఉద్యోగాలు లభిస్తాయని వెల్లడించారు. గూగుల్ ఇండియా సంస్థ కూడా తమ యూనిట్‌ను ప్రారంభిస్తుందని భావిస్తున్నామన్నారు.

# మార్కెట్లకు వృద్ధి భయాలు

**సమీక్ష**

- ఆర్‌బీఐ విధాన సమీక్ష నేపథ్యం
- రేట్ల ఆధారిత షేర్లు కుదేలు

ఆద్యంతం తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీలు.. చివరకు నష్టాలతో ముగిశాయి. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షలో 35 బేసిస్ పాయింట్లు రేట్ల కోత విధించినప్పటికీ, వృద్ధిపై ఆందోళన వ్యక్తం చేయడం ప్రతికూల ప్రభావం చూపింది. జీడీపీ అంచనాలను 7 శాతం నుంచి 6.9 శాతం తగ్గించడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. వడ్డీ రేట్ల ఆధారిత వాహన, బ్యాంకింగ్, స్థిరాస్తి షేర్లు డీలాపడ్డాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి 8 పైసలు తగ్గి 70.89 వద్ద ముగిసింది. అమెరికా- చైనా వాణిజ్య ఉద్రిక్తతలతో ఆసియా మార్కెట్ల నష్టాలు కొనసాగాయి. ఐరోపా సూచీలు సానుకూలంగా ట్రేడయ్యాయి.

సెన్సెక్స్ ఉదయం 37,025.27 పాయింట్ల వద్ద సానుకూలంగానే ప్రారంభమైంది. అనంతరం అదే జోరు కొనసాగిస్తూ.. ఇంట్రాడేలో 37,104.79 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. అయితే ఆర్‌బీఐ సమీక్ష వెలువడిన తర్వాత ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. నష్టాల్లోకి జారుకుంది. ఒకానొకదశలో 36,610.57 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని చేరిన సెన్సెక్స్, చివరకు 286.35 పాయింట్ల నష్టంతో 36,690.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ సైతం 92.75 పాయింట్లు కోల్పోయి 10,855.50 పాయింట్ల దగ్గర స్థిరపడింది. ఆర్‌బీఐ రేట్ల కోత నేపథ్యంలో రేట్ల ఆధారిత షేర్లు నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ షేర్లలో ఆర్‌బీఎల్ బ్యాంక్ 8.16%, ఎస్‌బీఐ 3.75%, యాక్సిస్ బ్యాంక్ 2.77%, ఫెడరల్ బ్యాంక్ 1.53%, కోటక్ బ్యాంక్ 0.58% చొప్పున డీలాపడ్డాయి. వాహన షేర్లలో ఎం అండ్ ఎం 5.62%, మదర్‌సన్ సుమీ 4.69%, టాటా మోటార్స్ 4.20%, అశోక్ లేలాండ్ 3.70%, టీవీఎస్ 2.66%, మారుతీ 0.91% మేర కుదేలయ్యాయి. స్థిరాస్తి షేర్లలో ఒబెరాయ్ రియాల్టీ 2.04%, డీఎల్ఎఫ్ 1.48%, గోద్రేజ్ ప్రోపర్టీస్ 1.02%, శోభా 0.70% వరకు పడ్డాయి.

సెన్సెక్స్ 30 షేర్లలో 22 నష్టాలు చవిచూశాయి. ఎం అండ్ ఎం 5.62%, టాటా స్టీల్ 4.75%, టాటా మోటార్స్ 4.20%, ఎస్‌బీఐ 3.75%, వేదాంతా 3.02%, యాక్సిస్ బ్యాంక్ 2.77%, ఐటీసీ 1.99%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.68%, ఎల్ అండ్ టీ 1.38%, మారుతీ సుజుకీ 0.91% చొప్పున డీలాపడ్డాయి. హిందుస్థాన్ యునిలీవర్ 1.96%, యెస్ బ్యాంక్ 1.70%, హీరో మోటోకార్ప్ 1.63%, సన్ ఫార్మా 0.80% మేర రాణించాయి. రంగాల వారీ సూచీల్లో లోహ, వాహన, ఇంధన, చమురు- గ్యాస్, బ్యాంకింగ్, యంత్ర పరికరాలు, ఫైనాన్స్, టెలికాం 2.67% వరకు నష్టాలు నమోదు చేశాయి.




**నేటి బోర్డు సమావేశాలు:** అల్ట్రాటెక్, గోద్రేజ్ ప్రోపర్టీస్, టాటా కెమికల్స్, అబాట్, మహనగర్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, డ్రెడ్జింగ్ కార్పొరేషన్, ఇమామీ, హెక్సావేర్, ఇన్ఫీబీమ్, ఇర్కాన్, కిర్లోస్కర్ ఇండస్ట్రీస్, మిధానీ, ఎన్‌వీసీ, రాడికో ఖైతాన్, ఆర్‌సీఎఫ్, థెర్మాక్స్

# ఈనాడు బిజినెస్

## 10 గ్రాముల మేలిమి బంగారం రూ.39,000

- అంతర్జాతీయంగా పెరుగుతున్నందునే
- డాలర్ మారకపు విలువ ప్రభావమూ



హైదరాబాద్: బంగారం ధరలు ఎన్నడూ లేని గరిష్ఠస్థాయిలకు చేరుతున్నాయి. బుధవారం రాత్రి 10 గంటల సమయానికి తెలుగు రాష్ట్రాల్లోని బులియన్ విపణుల్లో 10 గ్రాముల మేలిమి (999 స్వచ్ఛత) బంగారం రూ.38,900- 39,000ను తాకింది. అంతర్జాతీయ విపణిలో ఒక్కరోజులోనే ఔన్సు (31.10 గ్రాములు) బంగారం ధర 35 డాలర్ల మేర పెరిగి 1507 డాలర్లకు చేరడం వల్లే, దేశీయంగా భారీ పెరుగుదల నమోదవుతోందని విక్రేతలు చెబుతున్నారు. వెండి కూడా ఇదేబాటన కిలో రూ.45,000కు చేరింది. ట్రేడింగ్‌లో గిరాకీని బట్టి కూడా ఈ ధరలు మారుతుంటాయి. అమెరికా, చైనాల మధ్య వాణిజ్యయుద్ధం తారాస్థాయికి చేరుతున్న నేపథ్యంలో, స్టాక్‌మార్కెట్లు నష్టపోతున్నాయి. ఈ నేపథ్యంలో, రక్షణాత్మకంగా ఉంటుందనే భావనతో మదుపుదార్లు తమ పెట్టుబడులను పసిడి వైపు మళ్లిస్తున్నారు. ఫలితమే ఈ పెరుగుదల. దిల్లీ విపణిలో బుధవారం ఉదయం 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1113 పెరిగి రూ.37,920కి చేరింది. వెండి కూడా కిలో రూ.650 అధికమై రూ.43,670కి చేరింది. ఆభరణాల (916 స్వచ్ఛత) బంగారం సవరు (8 గ్రాములు) రూ.27,800కు చేరింది.

**వినియోగదారులేం చేయాలి?:** బంగారం ధర పెరిగిపోతోందని హడావుడి పడిపోవద్దు. అంతర్జాతీయ విపణికి తోడు డాలర్ మారకపు విలువ పెరిగినా కూడా దేశీయంగా ధర పెరుగుతోంది. కస్టమ్స్ సుంకం 12.5% అదనంగా కలుస్తుండటంతో, విదేశాలతో పోలిస్తే, దేశీయంగా ధర మరింత అధికంగా కనపడుతోంది. అందువల్ల అవసరానికి అనుగుణంగా కొనుగోలు చేసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.



# ఇక కియా పరుగులు

- అనంత ప్లాంటులో ఉత్పత్తి ప్రారంభం
- ప్రస్తుతం రోజుకు 280 కార్ల తయారీ
- మున్ముందు గంటకు 55 లక్ష్యం
- తొలి కారు నేడు విడుదల

కియా కార్లు పరుగుకు సిద్ధమయ్యాయి. దేశీయంగా తయారవుతున్న ఇవి భారతీయ రోడ్లపై త్వరలో సగర్వంగా తిరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కే తలమానికంగా నిలిచేలా అనంతపురం జిల్లా పెనుకొండలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కియా మోటార్స్ పరిశ్రమలో మాస్ ప్రొడక్షన్ పేరిట కార్ల తయారీ ఇప్పటికే ప్రారంభమైంది. తొలుత సెల్టోస్ మోడల్ కారును ఉత్పత్తి చేస్తున్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ మంత్రులు, కియా ప్రతినిధులు ఈ కారును విడుదల చేయనున్నారు.

### కియా వచ్చిందిలా..

- ✦ దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్ గ్రూప్ అనుబంధ సంస్థే కియా. హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారి-44కి ఆనుకుని అనంతపురం జిల్లాలోని ఎర్రమంచి వద్ద భూములను ఎంపిక చేసుకుని ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది.
- ✦ రాష్ట్ర ప్రభుత్వంతో 2017 ఏప్రిల్ 27న ఒప్పందం చేసుకుంది. అదే ఏడాది నవంబరు నుంచి పనులను ప్రారంభించింది. ఈ ఏడాది జనవరి 29న ప్రయోగాత్మక ఉత్పత్తికి కియా మోటార్స్ శ్రీకారం చుట్టింది.
- ✦ ఈ పరిశ్రమ కోసం కియా యాజమాన్యం రూ.13,500 కోట్లను వెచ్చించింది.
- ✦ ఈ ప్లాంటుద్వారా 11వేల మందికి ఉపాధి దక్కనుంది. వీరిలో ప్రత్యక్షంగా 7వేల మంది ఉపాధి పొందుతారు.
- ✦ కియాకు అనుబంధంగా ఏర్పాటవుతున్న 20 పరిశ్రమల ద్వారా మరో రూ.3వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. వీటిలో 4వేల మందికి ఉపాధి దక్కనుంది.

### 400 వరకు రోబోల సాయంతో..

- ✦ కియా ప్లాంటులో భారీ ఉత్పత్తి (మాస్ ప్రొడక్షన్) గత నెల నుంచి ఆరంభమైంది.
- ✦ వాస్తవానికి ఇందులో గంటకు 55 కార్ల చొప్పున, ఏడాదికి 3 లక్షల కార్లు ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు.
- ✦ తాజాగా మొదలైన మాస్ ప్రొడక్షన్‌లో రోజుకు 280 కార్లు తయారవుతున్నాయి. ఈ నెలలో 8వేల కార్లను ఉత్పత్తి చేయనున్నారు.
- ✦ ప్లాంటులోని బాడీ షాప్, పెయింట్ షాప్, అసెంబ్లింగ్ విభాగాల్లో 400 వరకు రోబోలు పని చేస్తున్నాయి.
- ✦ ఇప్పటికే కార్లకు బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. ఈ నెల 22న కియా యాజమాన్యం ధరను ప్రకటించనుంది. సెప్టెంబరు నుంచి కార్ల డెలివరీ మొదలు కానుంది.
- ✦ ప్రతి 6 నెలలకు ఓ కొత్త మోడల్ మార్కెట్‌లోకి రానుంది.
- ✦ మున్ముందు ఇదే ప్లాంటుకు సమీపంలో ఎలక్ట్రిక్ కార్ల తయారీ యూనిట్‌ను కియా మోటార్స్ ఏర్పాటు చేయనుంది.

ఈనాడు - అమరావతి

## ఆర్‌బీఐ ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష ముఖ్యాంశాలు



- రెపో రేటు 0.35% తగ్గింపు. 5.4 శాతానికి పరిమితం
- రివర్స్ రెపో రేటు కూడా 0.35% తగ్గించి 5.15 శాతానికి సవరణ
- మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ (ఎంఎస్‌ఎఫ్) రేటు, బ్యాంకు రేటు 5.65 శాతం
- సర్దుబాటు విధాన వైఖరి కొనసాగింపు
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి రేటు అంచనా 6.9 శాతానికి కుదింపు. జూన్ సమీక్షలో 7 శాతంగా అంచనా.
- 2019-20 రెండో అర్ధభాగానికి రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 3.5- 3.7 శాతం మధ్య నియంత్రించాలని లక్ష్యం.
- పరపతి విధాన కమిటీలోని ఆరుగురు సభ్యుల్లో నలుగురు కీలక రేట్లను 0.35% తగ్గించేందుకు ఓటేయగా.. ఇద్దరు పావు శాతం వైపు మొగ్గు.
- గిరాకీకి ఊతమిచ్చేందుకు, ప్రైవేట్ పెట్టుబడులు పుంజుకునేలా చేయడానికి అధిక ప్రాధాన్యం
- తదుపరి పరపతి విధాన సమీక్షా సమావేశం అక్టోబరు 1, 3, 4 తేదీల్లో.

'ఆర్థిక వ్యవస్థ వృద్ధి నెమ్మదించింది. అయితే తిరిగి పుంజుకుంటుందనే నమ్మకం ఉంది. మరికొన్ని నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకొని రావాల్సిన అవసరాన్ని మేం గుర్తించాం. వృద్ధికి ఊతమిచ్చేందుకు అటు ప్రభుత్వం కూడా కసరత్తు చేస్తోంది. రంగాల వారీగా చర్యలు చేపట్టేందుకు ఆర్థిక మంత్రి సీతారామన్ కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. గిరాకీ తగ్గడం, ప్రైవేట్ పెట్టుబడుల్లో నిస్తేజం వృద్ధిపై ప్రభావాన్ని చూపిస్తున్నాయి. గిరాకీ తగ్గిందనడానికి గ్రామీణ ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్ల అమ్మకాలు నెమ్మదించడం, పట్టణాల్లో కార్ల విక్రయాలు డీలాపడటమే నిదర్శనం. అందుకే గిరాకీని పుంజుకునేలా చేయడంపై ఆర్‌బీఐ దృష్టి సారించింది. ఈ కారణంతోనే మరోమారు కీలక రేట్లను తగ్గించాం. అయితే పావు శాతం కోత మరీ తక్కువ అవుతుందని అనుకున్నాం. అర శాతమైతే ఎక్కువై పోతుందని భావించాం. అందుకే 0.35% తగ్గించాం. గత మూడు సందర్భాల్లో ఆర్‌బీఐ తగ్గించిన 75 బేసిస్ పాయింట్లలో కేవలం 29 బేసిస్ పాయింట్లు మాత్రమే వినియోగదారులకు బ్యాంకులు బదిలీ చేశాయి. రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో సానుకూలంగా స్పందిస్తాయని ఆశిస్తున్నాం.

- శక్తికాంత దాస్, ఆర్‌బీఐ గవర్నర్

# పరిస్థితి అంత బాలేదు

- అందుకే 2019-20 వృద్ధి అంచనాలు తగ్గింపు
- నెమ్మదించిన గిరాకీ, పెట్టుబడులు
- మరిన్ని సంస్కరణలు చేపడితే మళ్లీ ముందుకు
- పావు శాతం సరిపోదనే.. కీలక రేట్లలో 0.35% తగ్గింపు

ముంబయి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వరుసగా నాలుగోసారి కీలక రేట్లను తగ్గించింది. అయితే ఎప్పుడు 25 గుణకంలో అంటే 25, 50 బేసిస్ పాయింట్లు (0.25%, 0.50%) మేర తగ్గించే ఆర్‌బీఐ ఈసారి ఇందుకు భిన్నంగా 35 బేసిస్ పాయింట్లు (0.35%) తగ్గించింది. తాజా రేట్ల కోతతో రెపో రేటు 5.4 శాతానికి దిగివచ్చింది. 2010 ఏప్రిల్ తర్వాత రెపో రేటు ఇంత తక్కువ స్థాయికి దిగిరావడం ఇదే మొదటిసారి. అంటే తొమ్మిదేళ్ల కనిష్ఠ స్థాయి అన్నమాట. రివర్స్ రెపో రేటు కూడా 5.15 శాతానికి పరిమితమైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ బుధవారం వెల్లడించింది.

### ✦ పావు శాతం వైపు ఇద్దరే..

పరపతి విధాన కమిటీలోని ఆరుగురు సభ్యుల్లో నలుగురు ( శక్తికాంతదాస్, రవీంద్ర హెచ్ డోలాకియా, మైఖేల్ దేవవ్రత పాత్ర, విభు ప్రసాద్ కనుంగో) కీలక రేట్లను 35 బేసిస్ పాయింట్లు తగ్గించేందుకు ఓటేశారు. మిగిలిన ఇద్దరు చేతన్ ఘాటే, పామిదువా.. పావు శాతం వైపు మొగ్గు చూపారు.

### ✦ వృద్ధిలో కోత..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2019-20) వృద్ధి రేటు అంచనాలను 6.9 శాతానికి ఆర్‌బీఐ తగ్గించింది. గిరాకీ ప్రతికూలతలు, పెట్టుబడుల్లో స్తబ్ధత కారణంగా వృద్ధి రేటు అంచనాలను తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. తొలి అర్ధ భాగంలో 5.8- 6.6 శాతం మధ్య, రెండో అర్ధభాగంలో 7.3- 7.5 శాతం మధ్య ఉండొచ్చని అంచనా వేసింది. 2020-21 మొదటి త్రైమాసికంలో వృద్ధి రేటు 7.4 శాతంగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

### ✦ ద్రవ్యోల్బణం ఆశావహమే..

2019 సెప్టెంబరుతో ముగిసే త్రైమాసికానికి రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 3.1 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో అర్ధభాగంలో 3.5- 3.7 శాతం మధ్య ఉండే అవకాశం ఉందని తెలిపింది.



వృద్ధి రేటు అంచనాలను తగ్గించినప్పటికీ.. నెమ్మదించిన వృద్ధికి ఊతమిచ్చేలా అనూహ్య నిర్ణయాలను ఆర్‌బీఐ తీసుకుంది. మార్కెట్‌ను ఆశ్చర్యానికి గురి చేస్తూ సంప్రదాయానికి భిన్నంగా 35 బేసిస్ పాయింట్లు తగ్గించడం ఇందుకో నిదర్శనం. ఎల్లవేళలా నెఫ్ట్ సేవలు అందుబాటులో ఉండేలా చేయడం, వన్‌ట్యాప్ ఆథరైజేషన్ దిశగా తీసుకున్న నిర్ణయాలు రిటైల్ చెల్లింపులు మరింత పెరిగేందుకు ఉపయోగపడతాయి'

- రజనీశ్ కుమార్, ఛైర్మన్, ఎస్‌బీఐ



'ద్రవ్యోల్బణంపై ఎటువంటి ఆందోళన లేదని చెబుతూనే వృద్ధి మాత్రం నెమ్మదించేందుకు అవకాశం ఉందని ఆర్‌బీఐ చెప్పింది. అందుకే వృద్ధిపై ఆందోళనలే కీలక రేట్ల విషయంలో ఆర్‌బీఐ అసాధారణ నిర్ణయానికి తీసుకోవడానికి కారణమైందని అనుకుంటున్నాం. సంప్రదాయ నిర్ణయాలకు చరమగీతం పాడటం ద్వారా భవిష్యత్‌లో మరిన్ని వైవిధ్యభరిత నిర్ణయాలు ఉంటాయనే సంకేతాలు ఆర్‌బీఐ ఇచ్చింది'

- శుభదా రావు, ముఖ్య ఆర్థికవేత్త, యెస్ బ్యాంక్



'వృద్ధి నెమ్మదించడాన్ని పరపతి విధాన కమిటీ తమ ప్రధాన ఆందోళనగా భావిస్తుందనడానికి 35 బేసిస్ పాయింట్ల తగ్గింపే సంకేతం. బ్యాంకులు రేట్ల కోత ప్రయోజనాన్ని బదిలీ చేయడంపై, వ్యవస్థలో తగినంత ద్రవ్యలభ్యత అందుబాటులో ఉండేలా చూడటంపై ఇప్పుడు ఆర్‌బీఐ దృష్టి పెట్టాలి'

- అదితి నాయర్, ప్రధాన ఆర్థికవేత్త, ఇక్రా



'బ్యాంకులు వేగవంతంగా రేట్ల కోత ప్రయోజనాన్ని బదిలీ చేసేందుకు ఆర్‌బీఐ తీసుకున్న తాజా నిర్ణయం ఉపయోగపడుతుంది. ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడంపై, ఆర్థిక వ్యవస్థ పురోగతిపై ఆర్‌బీఐ దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. పెట్టుబడులు పుంజుకోవడం, రుణాల వృద్ధి లాంటివి ఆర్థిక వ్యవస్థకు సానుకూలతను తెచ్చిపెడతాయి'

- జార్జి అలెగ్జాండర్, ఎండీ, ముత్తూట్ ఫైనాన్స్

## తగ్గనున్న వడ్డీ రేట్లు?

ఈనాడు, హైదరాబాద్: అప్పు తీసుకొని, సొంతిల్లు, వాహనాలు కొనాలని అనుకుంటున్న వారికి ఆర్‌బీఐ తీపి కబురు వినిపించింది. రెపో రేటును 35 బేసిస్ పాయింట్ల మేరకు తగ్గించడం ద్వారా వడ్డీ భారాన్ని తగ్గించేందుకు ప్రయత్నించింది. మరి ఈసారైనా బ్యాంకులు కరుణిస్తాయా? అన్నది చూడాల్సిందే. అదే సమయంలో స్థిరాదాయం వస్తుందని ఫిక్స్‌డ్ డిపాజిట్లలో దాచుకునే వారికి మాత్రం కాస్త చేదు వార్తే. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించగానే గృహరుణదారులే ఎక్కువ సంతోషపడతారు. కానీ, ఆర్‌బీఐ ఎన్నిసార్లు చెప్పినా.. వడ్డీ ప్రయోజనాలను బదిలీ చేయడానికి బ్యాంకులు మాత్రం అంత తేలిగ్గా ఇష్టపడటం లేదు. ఫిబ్రవరి- జూన్ 2019 మధ్య కాలంలో బ్యాంకులు తమ వెయిటెడ్ ఆవరేజ్ లెండింగ్ రేటు (డబ్ల్యూఏఎల్‌ఆర్)ను తగ్గించాయి. కొత్తగా ఇస్తున్న రుణాలపై దాదాపు 29 బేసిస్ పాయింట్ల వరకూ వడ్డీలో కోత విధించాయి. ఇదే సమయంలో ఆర్‌బీఐ రెపో రేటులో 75 బేసిస్ పాయింట్లను తగ్గించింది. దీన్ని బట్టి చూస్తే బ్యాంకులు వడ్డీ రేటులో ఇంకా అధికంగానే తగ్గించాల్సిన అవసరం ఉందని అర్థం అవుతోంది.

### డిపాజిట్ రేట్లలోనే కోత

రుణాల వడ్డీ రేట్లను తగ్గించే విషయం ఎలా ఉన్నా.. బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ల రేట్లను తగ్గించే విషయంలో మాత్రం ఎప్పుడూ ముందే ఉంటాయి. ఆర్‌బీఐ పాలసీకన్నా ముందే బ్యాంకులు డిపాజిట్లపై రేట్లను తగ్గించాయి. కొన్ని రోజుల క్రితం ఎస్‌బీఐ స్వల్పకాలిక డిపాజిట్లపై 50-75 బేసిస్ పాయింట్లు, దీర్ఘకాలిక డిపాజిట్లపై 20 బేసిస్ పాయింట్ల వరకూ వడ్డీని తగ్గించాయి. ఈ తగ్గింపును కొన్ని జాతీయ బ్యాంకులతోపాటు, ప్రైవేటు బ్యాంకులూ అనుసరించాయి. తాజాగా రెపో రేటు తగ్గడంతో మిగిలిన బ్యాంకులూ ఈ రేట్లను తగ్గించే అవకాశం లేకపోలేదు. బ్యాంకు డిపాజిట్లతో పాటు చిన్న మొత్తాల పొదుపు పథకాలపై కూడా ఈ వడ్డీ రేట్ల తగ్గింపు వర్తించనుంది. జనవరి-జూన్ మధ్య పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌పై 8.00శాతం వడ్డీ లభించింది. జులైలో ఇది 10 బేసిస్ పాయింట్ల మేరకు తగ్గింది. సెప్టెంబరులో రేట్లను సవరించినప్పుడు ఇది మరింత తగ్గే ఆస్కారం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

**ఒకవేళ తగ్గిస్తే..:** ఒకవేళ బ్యాంకులు గృహరుణ వడ్డీ రేట్లపై 15 బేసిస్ పాయింట్లను తగ్గించిందనుకుంటే.. అప్పుడు ఏం జరుగుతుంది? ఉదాహరణకు ఎస్‌బీఐనే పరిగణనలోనికి తీసుకుంటే.. రూ.30లక్షల లోపు గృహరుణాలపై 8.55% వడ్డీ వసూలు (మహిళలకు 8.50%) చేస్తోంది. తాజా తగ్గింపు నేపథ్యంలో ఎస్‌బీఐ తన వడ్డీ రేటులో కనీసం పావుశాతం తగ్గించినా. . అది 8.30శాతానికి చేరుకుంటుంది. రెపో రేటు తగ్గిన నేపథ్యంలో బ్యాంకు పావు శాతం వడ్డీ తగ్గిస్తే ఎలా ఉంటుందంటే..

| విషయం | ప్రస్తుతం | పావు శాతం వడ్డీ తగ్గిస్తే.. | |
|---|---|---|---|
| | | వ్యవధి స్థిరంగా ఉంటే.. | ఈఎంఐ స్థిరంగా ఉంటే |
| రుణ మొత్తం | రూ.25,00,000 | 25,00,000 | 25,00,000 |
| వడ్డీ రేటు | 8.55% | 8.30% | 8.30% |
| ఈఎంఐ | రూ.21,774 | 21,380 | 21,774 |
| రుణ వ్యవధి | 240 నెలలు | 240 నెలలు | 229 నెలలు |
| మొత్తం చెల్లించేది | రూ.52,25,942 | 51,31,240 | 49,92,656 |
| వడ్డీ మొత్తం | రూ.27,25,942 | 26,31,240 | 24,92,656 |
| వడ్డీ తగ్గితే వచ్చే లాభం | | రూ.94,702 | 2,33,286 |
| రూ.లక్ష రుణంపై లాభం | | రూ.3,788 | 9,331 |



'వృద్ధికి ఊతమిచ్చేందుకు అన్ని విధాలుగా భరోసా కల్పించేలా పరపతి విధాన కమిటీ నిర్ణయం తీసుకుందని అనుకుంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్ల తగ్గుముఖం, వాణిజ్య యుద్ధం నేపథ్యంలో ప్రపంచ వృద్ధి రేటు నెమ్మదించడం, ఎగుమతులు తగ్గడం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గిరాకీ నెమ్మదించడం లాంటి అంశాలను కూడా ఇందుకు పరిగణనలోకి తీసుకున్నట్లు కనిపిస్తోంది. వినియోగం, పెట్టుబడులు పుంజుకునేందుకు మరిన్ని చర్యలు చేపట్టేలా ఇప్పుడు నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది'

- శాంతి ఏకాంబరం, ప్రెసిడెంట్ (కన్జ్యూమర్ బ్యాంకింగ్), కోటక్ మహీంద్రా బ్యాంక్

### డిసెంబరు నుంచి 24గంటలూ నెఫ్ట్!

నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ (నెఫ్ట్) ద్వారా ఒక బ్యాంక్ ఖాతా నుంచి వేరే ఖాతాకు నగదును బదిలీ చేసే అవకాశాన్ని డిసెంబరు నుంచి రోజంతా కల్పించాలని ఆర్‌బీఐ నిర్ణయించింది. ప్రస్తుతం పనిదినాల్లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు మాత్రమే నెఫ్ట్ విధానంలో నగదు బదిలీ చేసే వీలుంది. రూ.2 లక్షల వరకు నగదు బదిలీ చేసేందుకు నెఫ్ట్ విధానం ఉపయోగపడుతుంది. ఆన్‌లైన్‌లో నగదు బదిలీకి వినియోగించే ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ సేవలకు ఛార్జీలు రద్దు చేస్తున్నట్లు జూన్ సమీక్షలో నిర్ణయించిన సంగతి విదితమే.

### ఎస్‌బీఐ వడ్డీరేటు 0.15 శాతం తగ్గింపు

10 నుంచి అమల్లోకి

రుణాలపై వడ్డీరేటును 0.15 శాతం తగ్గిస్తున్నట్లు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) ప్రకటించింది. అన్ని కాలావధి రుణాలపై ఈనెల 10 నుంచి కొత్తరేట్లు అమల్లోకి వస్తాయని తెలిపింది. దీని ప్రకారం.. ఏడాది కాలావధి నిధుల వ్యయం ఆధారిత వడ్డీరేటు ప్రస్తుత 8.40 శాతం నుంచి 8.25 శాతానికి తగ్గనుంది. ఓవర్‌డ్రాఫ్టులు, క్యాష్‌క్రెడిట్ ఖాతాలకు రెపోరేటు ఆధారిత వడ్డీరేటు (ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్) 7.65 శాతం అవుతుందని బ్యాంక్ తెలిపింది. సెప్టెంబరు 9 నుంచి ఇది అమల్లోకి వస్తుంది.

